ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

కాకినాడ

జిల్లా వార్తలు

ఆదివారం 29 జూన్ 2025 | 5





జూలై 1న సీఎం చంద్రబాబు కొవ్వూరు రాక

సీఎంవో నుంచి సమాచారం

ఏర్పాట్ల కోసం అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్

రాజమహేంద్రవరం/కొవ్వూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వచ్చే నెల 1న కొవ్వూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. చంద్రబాబు స్వయంగా ఒక కుటుంబానికి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ అందజేస్తారు. అదే సమయంలో పీ4 పథకం కింద మార్గదర్శి కోసం అక్కడ సభ నిర్వహిస్తారు. ఇదే మండలంలోని దొమ్మేరు లేదా కాపవరం, తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామాల్లో గ్రామ సభ ఉండే అవకాశం ఉంది. ఈనేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను అప్రమత్తం చేశారు. శనివారం రాత్రి సీఎంవో నుంచి ముఖ్య కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్. కలెక్టర్ ప్రశాంతితో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. సీఎం ప్రోగ్రాం ఏర్పాట్లు, ఇతర అంశాలపై వారు దిశానిర్దేశం చేశారు. పెన్షన్ పంపిణీ, మార్గదర్శి కుటుంబాలతో ముఖాముఖీ, భద్రతా ఏర్పాట్లు, గ్రామసభ తదితర అంశాలపై రూట్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. కాగా సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు శనివారం రాత్రి పలు ప్రాంతాల్లో పర్యటించారు. కొవ్వూరులోని వాత్సల్య వృద్ధాశ్రమాన్ని జేసీ ఎస్.చిన్నరాముడు, ఆర్డీవో రాణి సుస్మిత సందర్శించారు. అనంతరం దొమ్మేరు, మలకపల్లి గ్రామాల్లో సీఎం పర్యటనకు సంబంధించి కొన్ని స్థలాలను పరిశీలించారు.

పర్యాటక వెలుగు





టెంట్ సిటీ, బోట్ ఫెస్టివల్ (నమూనా చిత్రాలు)

ప్రకృతి అందాలకు.. సహజ సౌందర్యాలకు నెలవు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా. ఒకపక్క వయ్యారాలు పోతూ రారమ్మని పిలిచే గోదావరి.. మరోపక్క తనివి తీరని తీరం అందాలు.. వీటి నడుమ ఒంపుసొంపుల మడ అడవులు.. పచ్చని కొబ్బరి చెట్లు..మండువా లోగిళ్లు.. పంచా రామాల దివ్యక్షేత్రాలు.. ఇలా ఒకటేంటి ఉమ్మడి జిల్లా అందాలు వర్ణించడానికి మాటలు చాలవు.. ఇన్ని అందాలున్న ఉమ్మడి జిల్లాలో పర్యాటకుల తాకిడి ఇప్పటికీ అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో పర్యాటకరంగానికి కొత్త కళ తెచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. తాజాగా రూ.737 కోట్లతో రెండు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోగా, పర్యాటకశాఖ తరపున బోట్ ఫెస్టివల్, బీచ్ ఫెస్టివల్, టెంట్ హౌస్‌లతో కట్టిపడేసేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది.

- ఉమ్మడి జిల్లాలో పర్యాటక, ఆతిథ్య రంగానికి కొత్త కళ
- సర్కారు శ్రద్ధతో హోటళ్లు, రిసార్టుల నిర్మాణానికి కంపెనీల రాక
- కోనసీమలో రూ.650 కోట్లతో తాజ్ చైతన్య సంస్థ రిసార్టులు, అమ్యూజ్‌మెంట్ పార్కు
- కాకినాడలో రూ.87 కోట్లతో తాజ్ ఎస్వీఎస్ సంస్థ హోటల్, కన్వెన్షన్ సెంటర్
- ప్రభుత్వంతో ఒప్పందాలు పూర్తి చేసుకున్న సంస్థలు
- అటు కాకినాడలో బీచ్ ఫెస్టివల్, కోనసీమలో బోట్ ఫెస్టివల్‌కు ఏర్పాట్లు
- రాజమహేంద్రవరంలో పర్యాటకులకు కొత్త అనుభూతి ఇచ్చేలా టెంట్ సిటీ

(కాకినాడ- ఆంధ్రజ్యోతి)

విశాఖ తర్వాత రాష్ట్రంలో పర్యాటకరంగానికి అత్యంత ఆదరణ ఉన్న జిల్లా ఉమ్మడి తూర్పు గోదావరి. కానీ గత వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనతో పర్యాటక రంగం పూర్తిగా పడకేసింది. కొత్తగా సదుపాయాల కల్పన మాటేమోగానీ ఉన్న సదుపాయాలను గాలికి వదిలేయడంతో పూర్తిగా ఎక్కడికక్కడ పర్యాటక ప్రదేశాలు కొరగాకుండా పోయాయి. అటు పర్యాటక పెట్టుబడులు అయితే ఆ ప్రభుత్వ హయాంలో చిల్లిగవ్వ కూడా రాలేదు. ఈ నేపథ్యంలో గ్రహణం పట్టిన పర్యాటక రంగానికి కొత్త కళ తెచ్చేలా సీఎం చంద్రబాబు ఊపిరిలూదుతున్నారు. అద్భుత అవకాశాలున్న ఉమ్మడి జిల్లాలో పెట్టుబడులు ఆహ్వానిస్తూనే.. పర్యాటకులను అలరించేలా ప్రభుత్వం తరపున సైతం రకరకాల ఈవెంట్లను నిర్వహించేందుకు కార్యాచరణ చేపట్టారు. అందులో భాగంగా ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి రకరకాల ప్రోత్సాహకాలతో పెద్దపీట వేయాలని నిర్ణయించారు. ఈమేరకు ముందుకు వచ్చిన కంపెనీలతో అమరావతిలో శుక్రవారం నిర్వహించిన పర్యాటక సదస్సులో ప్రభుత్వంతో ఒప్పందం కూడా కుదుర్చుకున్నారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాకు రూ.737 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రధానంగా కోనసీమ జిల్లాలో రూ.650 కోట్ల పర్యాటక పెట్టుబడులు పెట్టడానికి తాజ్‌చైతన్య ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ముందుకు వచ్చింది. ఆ సంస్థ శుక్రవారం పర్యాటక శాఖతో ఒప్పంద పత్రాలు మార్చుకుంది. ఈ పెట్టుబడులతో అమలాపురం, చుట్టుపక్క ప్రాంతాల్లో రిసార్టులు, అమ్యూజ్‌మెంట్‌పార్కు నిర్మించనున్నట్టు ఒప్పంద పత్రాల్లో పేర్కొన్నారు. వాస్తవానికి కేరళ తరహాలో ఉండే కోనసీమ అందాలు చూసేందుకు ఎందరో పర్యాటకులు ఇక్కడకు వస్తున్నారు. కానీ సరైన స్టార్ హోటళ్లు, ఎంటర్‌టైన్‌మెంట్ లేదు. ఈ నేపథ్యంలో వీటిని అందుబాటులోకి తీసుకురావడానికి తాజ్ చైతన్య ఇన్‌ఫ్రా కంపెనీ ముందుకు వచ్చింది. ఈ సదుపాయాలు అందుబాటులోకి వస్తే సుదూర ప్రాంతాల నుంచి కోనసీమకు వచ్చే పర్యాటకులు కొన్నిరోజులు ఇక్కడే గడుపుతారని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా రకరకాల వ్యాపార లావాదేవీలకు ఊతం అందడంతోపాటు స్థానికులకు సైతం ఆదాయం వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే కాకినాడలో రూ.87 కోట్లతో స్టార్‌హోటల్ గదులు, వాటితో పాటు భారీ కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి తాజ్ ఎస్వీఎస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. ప్రస్తుతం కాకినాడలో స్టార్‌హోటళ్ల సంఖ్య చాలా తక్కువగా ఉన్నాయి. అటు భారీ ఈవెంట్ల నిర్వహణకు సరైన కన్వెన్షన్ సెంటర్ లేదు. ఈ నేప థ్యంలో హైదరాబాద్ హైటెక్స్ తరహాలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి ఆ కంపెనీ ముందుకు వచ్చింది. కోనసీమలో నిర్మించే రిసార్టులు, అమ్యూజ్‌మెంట్ పార్కు ద్వారా వెయ్యి మందికి, కాకినాడలో నిర్మించే హోటల్, కన్వెన్షన్ సెంటర్ ద్వారా 500 మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి. అలాగే ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో 13 చోట్ల గోదావరి తీరం, గోదావరి కాలువల వెంబడి అడ్వెంచర్ టూరిజం సదుపాయాలకు ప్రైవేటు కంపెనీల నుంచి ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది.

అటు టెంట్ సిటీ.. ఇటు పండగలు..

ఒకపక్క పెట్టుబడులు రాబట్టి ఉమ్మడి జిల్లాలో పర్యాటక సదుపాయాలు, ఆహ్లాదం పెంచడం ఒకెత్తుకాగా, పర్యాటకశాఖ తరఫున సైతం ప్రభుత్వం పలు టూరిస్టు కార్యకలాపాలు నిర్వహించాలని నిర్ణయించింది. అందులోభాగంగా త్వరలో కోనసీమ జిల్లాలో గోదావరి బోట్ ఫెస్టివల్ నిర్వహించబోతోంది. వందలాది బోట్లకు పడవ పోటీలు, అందులో సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి క్యాలెండర్ రూపొందించింది. అలాగే కాకినాడ బీచ్ ఫెస్టివల్‌ను మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. ఫుడ్ ఫెస్టివల్, గేమ్స్, సాహస జలక్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మ్యూజికల్ నైట్స్ వంటివి ఏర్పాటుచేయబోతోంది. అలాగే దిండిలో హౌస్‌బోట్స్, ఫ్లోటింగ్ రెస్టారెంట్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. నదిలో తిరుగుతూ, ఒకచోట ఆగుతూ అందులో కుటుంబంతో కలిసి డిన్నర్, లంచ్ చేసేలా ఆధునిక, విలాసవంతమైన బోట్లను రప్పిస్తోంది. ఇదికాకుండా 12 మంది పర్యాటకులు కూర్చుని ప్రయాణించేలా హైస్పీడ్ ఎఫ్ఆర్‌పీ బోట్ క్రూయిజ్‌ను నది, సముద్రంలో తిప్పడానికి వీలుగా ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇదంతా ఒకెత్తయితే రాజమహేంద్రవరం నగరంలో గోదావరి తీరాన 40 గదులతో టెంట్ సిటీని ఏర్పాటు చేయబోతోంది. సాధారణంగా ఇక్కడకు వచ్చే పర్యాటకులు గోదావరికి దూరంగా ఎక్కడో హోటళ్లలో బస చేస్తారు. ఇందుకు వేలల్లో ఖర్చవుతుంది. మరోపక్క రద్దీ రోజుల్లో హోటల్ గదులు కూడా దొరకవు. ఈనేపథ్యంలో తక్కువ ఖర్చు.. ఎక్కువ గోదావరి అందాలు చూసేలా 40 గదులు నిర్మించాలని ప్రతిపాదించింది. ఇందులో పడక గదులు, వాష్‌రూంలు, ఎంటర్‌టైన్‌మెంట్ కూడా అందుబాటులో ఉంటుంది. వాస్తవానికి ఈటెంట్ సిటీ అయోధ్య, గుజరాత్‌లోని కెవాడియా ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందాయి. దూరప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు అక్కడి పర్యాటక శాఖ ఈటెంట్ సిటీల్లో బస అందుబాటులోకి తీసుకువచ్చింది. దీన్ని అధ్యయనం చేసిన రాష్ట్ర పర్యాటక శాఖ బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ వద్ద రూ.98 కోట్లతో 50 టెంట్ రూం సిటీని ఏర్పాటుకు నిర్ణయించింది. పర్యాటకులకు తక్కువ ధరల్లో అన్ని రకాల వసతులతో వీటిని ఇవ్వబోతోంది. అచ్చం ఇదే తరహాలో రాజమహేంద్రవరంలో కూడా ఈ తరహా టెంట్ సిటీని ఏర్పాటుచేయాలని నిర్ణయించింది.

'ధర' హాసం!

అరటితోపాటు కొబ్బరి మార్కెట్ ధరలు అనూహ్యంగా పుంజుకోవడంతో రైతుల ఆనందానికి అవధుల్లేవు. కర్పూర అరటి ధర గతంకంటే రెట్టింపు పలుకుతుండడం, ఆ రకం కర్పూర సాగు చేసిన రైతులకు పంట పండినట్టయింది. అలాగే కొబ్బరిలో కూడా ధరల పెరుగుదల రానున్న రోజుల్లో మరింత పుంజుకోవచ్చని అంచనా. ఇక కురిడీ కాయకు అద్భుత ధర పలుకుతోంది.

(అమలాపురం- ఆంధ్రజ్యోతి)

- అరటి, కొబ్బరి రైతుల్లో ఆనందం
- కర్పూర, చక్రకేళీ గెల రూ.600 పైనే
- ఉత్పత్తి తగ్గడంతో పెరిగిన డిమాండ్
- కొబ్బరికీ రికార్డు స్థాయిలో పెరుగుదల
- కురిడీ వెయ్యింటికీ రూ.27 వేలు
- పచ్చికాయ మాత్రం రూ.19వేల లోపే

కర్పూర.. గతంకంటే రెట్టింపు

ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని గోదావరి నదీ పరీవాహక లంక గ్రామాల్లో అరటి సేద్యం చేస్తున్న రైతులకు ఈసారి పంట పండినట్టయింది. రావులపాలెం అరటి మార్కెట్ నుంచి నిత్యం వేలాది కర్పూర, చక్రకేళీ సహా వివిధ రకాల అరటి ఉత్పత్తులు వివిధ రాష్ట్రాలతోపాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి. ప్రస్తుతం కర్పూర రకానికి మంచి డిమాండ్ ఉంది. ఈ ఏడాది జనవరిలో కర్పూర అరటి గెల రూ.120 నుంచి రూ.250 వరకు ధర పలికింది. మే, జూన్ నెలలో కర్పూర రకం గెల ఒక్కోటీ రూ.300 నుంచి రూ.600 వరకు ధర పలుకుతుండడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. చక్రకేళీ కంటే కర్పూర రకానికే ధర పెరిగింది. గతంలో కర్పూర రకానికి మార్కెట్ పూర్తిగా పడిపోవడంతో రైతులు ఆ రకం పంటపై పెద్దగా దృష్టిపెట్టలేదు. దాంతో సాగు తగ్గిపోయింది. ఈ కారణంగా కర్పూరానికి డిమాండ్ పెరిగింది. రావులపాలెం మార్కెట్ నుంచి నెలకు 7వేల నుంచి 8,500 వరకు అరటి గెలలు ఎగుమతి అయ్యేవి. జనవరి నెలలో మార్కెట్‌యార్డు నుంచి 9 వేల నుంచి 10 వేల వరకు అరటిగెలల విక్రయాలు జరిగేవి. ప్రస్తుతం కర్పూర రకం వినియోగం పెరగడంతో ఒడిశా, విశాఖపట్నం, హైదరాబాద్, ఖమ్మం వంటి ప్రాంతాలకు అరటి ఎగుమతులు పెరిగాయి. చక్రకేళీ అరటిగెల ప్రస్తుతం రూ.400 నుంచి రూ.700 వరకు ధర పెరగడంతో రైతులకు లాభసాటిగా మారింది. రానున్న శ్రావణ మాసం, వినాయకచవితి, పండుగల సీజన్‌లో మరింత ధరలు పెరిగే అవకాశం ఉంది.

రికార్డు స్థాయిలో కురిడీ ధరలు

కొబ్బరి రైతులకు ఈసారి దశ తిరిగిందనే చెప్పాలి. ధరల పెరుగుదల కొనసాగుతుండడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. దీనికితోడు నిల్వచేసిన కురిడీ కొబ్బరి ధరలు వెయ్యింటికీ రూ.27వేల వరకు ధర పలకడం రికార్డు నెలకొల్పింది. ప్రధానంగా ఇతర రాష్ట్రాల్లో కొబ్బరి ఉత్పత్తులు తగ్గిపోతుండడంతో గోదావరి జిల్లాల నుంచి ఎగుమతి అయ్యే ఉత్పత్తులకు మంచి డిమాండ్ లభిస్తోంది. పచ్చికాయ కొబ్బరి ధర వెయ్యి కాయ మాత్రం రూ.18వేల నుంచి రూ.19 వేల వరకు ధర పలుకుతున్నట్టు కొబ్బరి రైతులు చెబుతున్నారు. రానున్న శ్రావణమాసం, వినాయక చవితి వంటి పర్వదినాల సమయంలో వీటి ధరలు పెరుగుతాయని పేర్కొంటున్నారు. ముఖ్యంగా గోదావరి జిల్లాల నుంచి 50 లారీలకు పైగా మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలకు ఎగుమతులు అవుతున్నాయి. అయితే గతంకంటే ప్రస్తుతం కోనసీమ జిల్లాలో కొబ్బరి ఉత్పత్తులు ధరలు పెరిగినప్పటికీ ఉత్పత్తులు మాత్రం తగ్గుముఖం పట్టడం రైతులను ఒకింత నిరాశకు గురిచేస్తోంది. ప్రస్తుతం కొత్త కొబ్బరి క్వింటాల్ రూ.23,500, రెండో రకం కొత్తకొబ్బరి రూ.20 వేలు, కురిడీ కొబ్బరి పాతరకంలో గండేరా వెయ్యి కాయ రూ.27 వేలు, గటగటా వెయ్యి రూ.25 వేలు,కురిడీ కొబ్బరి కొత్తరకంలో గండేరా వెయ్యికాయ రూ.25వేలు, గటగటా వెయ్యి రూ.23 వేలు ధర పలుకుతున్నాయి. నీటికాయ రూ. 18 వేల నుంచి రూ.19వేల మధ్య ధర పలుకుతోంది. మొత్తం మీద అరటి, కొబ్బరి ధరల పెరుగుదల రైతుల్లో ఉత్సాహాన్ని నింపింది.

జైల్లో పరిచయమై.. బెయిల్‌పై బయటకు వచ్చి..

యథేచ్ఛగా నేరాలు



చోరీ సొత్తును పరిశీలిస్తున్న ఎస్పీ

- కాకినాడలో ముగ్గురు అంతర్ జిల్లాల నేరస్థుల అరెస్టు
- రూ.65లక్షల విలువ చేసే చోరీ సొత్తు స్వాధీనం

7

మాదక ద్రవ్యాల నియంత్రణకు ఈగల్ క్లబ్‌లు: కలెక్టర్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్

కలెక్టరేట్(కాకినాడ), జూన్ 28(ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాల అరికట్టే చర్యల్లో భాగంగా జూలై 15నాటికి జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్‌లో ఆయన ఎస్పీ బిందుమాధవ్‌తో కలిసి ఎస్‌కార్డు, నవోదయం, రోడ్ సేఫ్టీ అంశాలపై శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్యుకేట్, అడ్వకేట్, గార్డ్, లీడ్ ఎంపవర్ విధానాలతో యువతను మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా చైతన్య పర్చేందుకు విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. నాటుసారా నిర్మూలన కార్యక్రమం నవోదయం 2.0 కింద జిల్లాలో 560 అవగాహన కార్యక్రమాలు, కళాజాత కార్యక్రమాలు నిర్వహించామని, 13మంది వ్యాపారులపై బైండోవర్ కేసులు నమోదు చేశామని అసిస్టెంట్ ఎక్సైజ్‌కమిషనర్ జయమౌనిక కలెక్టర్‌కు వెల్లడించారు. ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 22 గంజాయి కేసులు నమోదు కాగా 85మందికి అరెస్ట్ చేసి 1444 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. మాదక ద్రవ్యాల నేరాల సమాచారాన్ని టోల్‌ఫ్రీ నెంబర్లు 1972, 14405, వాట్సాప్ నెంబర్ 9494933233 ద్వారా అందజేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 217 ఈగల్‌క్లబ్‌లను ఏర్పాటు చేసి 420 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా 30వేలమందికి అవగాహన కల్పించామన్నారు. డీటీసీ శ్రీధర్ మాట్లాడుతూ ఈ ఏడాది మే నెల వరకు జిల్లాలో 368 రహదారి ప్రమాదాలు జరగ్గా, 163మంది మృతిచెందారన్నారు. డ్రగ్స్, నాటుసారాల దుష్ప్రభావాలను వివరించే పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం



కాకినాడలో కాంగ్రెస్ శ్రేణుల సమావేశంలో మాట్లాడుతున్న షర్మిల

- అందుకే పార్టీ శ్రేణులతో సమావేశం
- కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం
- కాకినాడలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

కాకినాడ/కాకినాడసిటీ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల అన్నారు. కాకినాడలోని డీసీసీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జిలు, నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. దీనికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు అధ్యక్షత వహించారు. అతిథులుగా కేంద్ర మాజీమంత్రి ఎంఎం పళ్లంరాజు, రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ చైర్మన్ కామన ప్రభాకరరావు, ఏఐసీసీ సంయుక్త కార్యదర్శి, డాక్టర్ పాలకవర్మ, జిల్లా ఇన్‌చార్జి మేడా సురేష్ పాల్గొన్నారు. ముందుగా షర్మిలకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బాణసంచా, తీన్మార్ డప్పుల మధ్య ఊరేగింపుగా పార్టీ కార్యాలయానికి తీసుకొచ్చారు. ముందుగా షర్మిల పార్టీ కార్యాలయంలోని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ చంద్రబాబు సూపర్‌సిక్స్‌లో అన్నదాతా సుఖీభవ.. కాస్తా ఇవాళ పేపరులోఅన్నదాతా దుఃఖీభవగా మారిందన్నారు. సగం మంది రైతులకే అన్నదాతా సుఖీభవ ఇస్తామని చెప్పడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. తల్లికి వందనం పేరుతో వేస్తామన్న డబ్బులు సాగదీసి ఒక ఏడాది ఎగ్గొట్టి.. కొందరికి ఇవ్వకపోవడం మోసమేనని మండిపడ్డారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని బ్రహ్మాండంగా అమలు చేస్తుంటే.. మన రాష్ట్రంలో మహిళలు ఈ పథకానికి నోచుకోలేదన్నారు. కరెంటు చార్జీలు అధికారంలోకి వచ్చిన వెంటనే 30శాతం తగ్గిస్తామని చెప్పి పెంచేశారన్నారు. వీటన్నింటిపై ప్రశ్నించాల్సిన అవసరం అందరికీ ఉందని, నిజా యితీగా ప్రజలపక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని షర్మిల అన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ రానున్న నాలుగేళ్లలో రాష్ట్రంలోను కాంగ్రెస్ పార్టీ బలోపేతం కానుందన్నారు. చిన్నపాటి అభిప్రాయ భేదాలున్నా పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. సమావేశంలో ఏఐసీసీ సభ్యుడు, పీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లిపూడి రాంబాబు, పీసీసీ ఉపాధ్యక్షుడు మట్టా శివప్రసాద్, సీనియర్ నాయకుడు మార్టిన్ లూథర్, నియోజకవర్గ ఇన్‌చార్జిలు మారోతి శివగణేష్, నీరుకొండ సత్యనారాయణ పిల్లి సత్యలక్ష్మి చిన్న, పీసీసీ సభ్యుడు పోలిశెట్టి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు పబ్బినీడి కృష్ణ, దవులూరి ధనకోటి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ మొయ్యేటి సూర్యప్రకాష్, జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు తాళ్లూరి రాజు, సిటీ మాజీ అధ్యక్షుడు దాట్ల గాంధీరాజు పాల్గొన్నారు. కాకినాడ రూరల్ ఇన్‌చార్జి పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోవడం లేదని ఇంట్లో కూర్చుని కార్యక్రమాలు చేసినట్లు ఫొటోలు పంపిస్తున్నారని రూరల్ నాయకుడు, పీసీసీ సభ్యుడు పోలిశెట్టి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు.

పిఠాపురంలో 7

గుర్తు తెలియని మృతదేహాలు లభ్యం

బోటుపై నుంచి పడి 7

కూలీ మృతి

పునాది గోతిలో పడి

బాలుడి మృతి

మెయిన్‌లో..

డీసీవోగా శ్రీనివాస్ రెడ్డి

కాకినాడ రూరల్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): జిల్లా సహకారశాఖ అధికారిగా బి.శ్రీనివాస్‌రెడ్డిని నియమించారు. ప్రస్తుతం ఒంగోలు జిల్లా సహకార అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆయన కాకినాడ డీసీవోగా బదిలీఅయ్యారు. ఇక్కడ జిల్లా సహకార అధికారిగా పనిచేసిన వెంకటకృష్ణ 20రోజుల క్రితం కర్నూలు బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఇన్‌ఛార్జి జిల్లా సహకార అధికారిగా పీబీఎంఎం కుమార్ విధులు నిర్వహిస్తున్నారు. శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం డీసీవోగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఏకగవాక్ష విధానం: కలెక్టర్

కలెక్టరేట్(కాకినాడ), జూన్ 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఏకగవాక్ష విధానం కింద ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి అందిన దరఖాస్తులను త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ మొత్తం 556 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 492 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశామన్నారు. మిగిలిన 64 దరఖాస్తులు వివిధ శాఖలవద్ద పరిశీలనలో ఉన్నాయన్నారు. జిల్లాలో ఉత్పాదన, సేవారంగాల్లో 14యూనిట్లకు రూ.40లక్షల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదించిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా అన్నిశాఖలు తమ నుంచి సేవలు పొందిన లబ్ధిదారులను సంప్రదించి సర్వే జరుగే సమయంలో సంతృప్తికరమైన అభిప్రాయాలు తెలపడానికి కృషి చేయాలన్నారు. ఈ పని జూలై మొదటివారం లోపు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జిల్లాపరిశ్రమలశాఖ జీఎం గణపతి, ఏడీ విజయ్ కుమార్, రవాణాశాఖాధికారి శివారెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణమూర్తి, ఎల్‌డీఎం ప్రసాద్, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిబ్బందికి కొత్త బైక్‌లు



ట్రాఫిక్ సిబ్బందికి అందించే బైక్‌పై తొలిసారిగా ఎస్పీ బిందుమాధవ్

కాకినాడ క్రైం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నియంత్రణకు మరింత మెరుగ్గా సేవలందించేందుకు ట్రాఫిక్ సిబ్బందికి డీజీపీ కార్యాలయంనుంచి వచ్చిన బైక్‌లను శనివారం ఎస్పీ బిందుమాధవ్ ప్రారంభించారు. మొత్తం రెండు రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌లు, 20అపాచీ బైక్‌లను జిల్లా పోలీస్ కార్యాలయంలో వేద మంత్రాల నడుమ కొబ్బరికాయ కొట్టి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు, యువత బైక్‌లపై నియంత్రణ లేని వేగంతో వెళ్తూ ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. మితిమీరిన వేగాన్ని కట్టడి చేసేందుకు ప్రమాదాలను, అరికట్టేందుకు ఇటువంటి వాహనాలను ట్రాఫిక్ సిబ్బందికి అందజేసినట్లు ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ ఎంజేవీ భాస్కర్ రావు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



తిరుమల గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో కోలాటం ప్రదర్శన ఇస్తున్న బండారులంక శ్రీనివాసా కోలాటబృందం

కోలాటం..

సాంప్రదాయ జానపద నృత్యకళ

కోలాటం ప్రదర్శన జరుగుతుందంటే అటుగా వెళ్లేవారు ఆగి మరీ చూస్తారు. ఆరోహణ అవరోహణ క్రమంలో కోలాట ప్రదర్శన జరుగుతున్నప్పుడు కళాభిమానులు తమకు తెలియకుండానే నిలబడ్డ చోటు నుంచే పదం.. పాదం కదుపుతూ తాళం వేస్తుంటారు. శతాబ్దాల చరిత్ర కలిగిన కోలాట ప్రదర్శన నేడు ప్రధాన ఆలయాల్లోనే కాదు పండుగలు, ఇతర దేవతామూర్తుల వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గురువుల సమక్షంలో గజ్జ పూజచేస్తే గానీ కోలాటం శిక్షణ పూర్తి చేసుకున్నవారు ప్రదర్శన ఇచ్చే అవకాశం లేదు. కోలాటం అనేది సాంప్రదాయ జానపధ నృత్యరూపకం.

- తిరుమల బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేకం
- బండారులంక కోలాటబృందం ప్రత్యేక ఆకర్షణ



గజ్జ పూజ నిర్వహిస్తున్న గురువు

లయబద్ధంగా కోలాటం..

అమలాపురంరూరల్, జూన్28(ఆంధ్రజ్యోతి): లయబద్ధంగా కోలాటం జరుగుతుంటే హృదయం కూడా అంతే లయబద్ధంగా స్పందిస్తోంది. కోల అంటే కర్ర. ఆట అంటే నృత్యమని అదే కోలాటమంటారు. ఇటీవల కాలంలో వయోబేధం, లింగబేధం లేకుండా కోలాటం నేర్చుకోవాలన్న తపన అంతకంతకూ పెరుగుతుంది. అందుకు అనుగుణంగా గురువులు ప్రత్యేక శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తూ శిక్షణ ఇస్తున్నారు. రెండు చేతులతో కర్రలు పట్టుకుని గుండ్రంగా తిరుగుతూ లయబద్ధంగా అడుగులు వేస్తూ ఒకరి కర్రను మరొకరు తాకిస్తూ కళాకారులు అద్భుతంగా ప్రదర్శన ఇస్తే చూసేందుకు రెండు కళ్లు చాలవు. సమూహంగా చేసే ఈ నృత్య ప్రదర్శనలో పాటలకు ప్రత్యేక స్థానం ఉంది.

పురంధరదాసు కీర్తనలు ప్రత్యేకం

కోలాటం చేసే బృందానికి ప్రత్యేకమైన డ్రెస్ కోడ్ ఉంటుంది. సాంప్రదాయ బద్ధమైన దుస్తులతోపాటు మహిళలు, బాలికలు ఆభరణాలు ధరించి కోలాటం ప్రదర్శన చేస్తుంటారు. గోవింద హరి గోవింద.. నల్లనల్ల కృష్ణయ్య, విట్టలవిట్టల గోవింద అంటూ పురంధర దాసు ఆలపించిన కీర్తనలతోపాటు అన్నమాచార్య కీర్తనలను గురువు ఆలపిస్తుండగా లయబద్ధంగా కోలాట ప్రదర్శన జరుగుతుంది. కాలంతో పాటు కోలాటం ప్రదర్శనలోను ఎన్నో మార్పులు వచ్చాయి. ఎవరి సాంప్రదాయాలకు అనుగుణంగా వారు కోలాటం ప్రదర్శనకు ప్రత్యేక పాటలను వారే రచించుకుంటూ వారి వారి పండుగల్లో ప్రదర్శనలు ఇస్తుండడం ప్రధానంగా దేవీ నవరాత్రుల సమయాల్లో చూస్తుంటాం. అంతేకాకుండా కోలాటంలో వాయిద్యాలు వాయిస్తూ ప్రత్యేకమైన పాటలు పాడుతూ చేసే నృత్యం సైతం పలువురిని ఆకట్టుకుంటుంది. సాంప్రదాయబద్ధమైన కోలాట బృందానికే ప్రత్యేక స్థానం అని చెప్పవచ్చు. కోలాటం పిల్లల నుంచి పెద్దల వరకు, పండితుల నుంచి పామరుల వరకు అన్నివర్గాల వారిని అలరించే కళారూపకంగా చెప్పవచ్చు.

తిరుమల బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేకం

బండారులంక గ్రామంలో కాల్దరి గ్రామానికి చెందిన ఏటూరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎందరో కోలాటం శిక్షణ పొందారు ఇటీవల తిరుపతి గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలతోపాటు అప్పలాయగుంట ఆలయాలవద్ద బండారులంకకు చెందిన 50 మంది కోలాటం బృందం ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా చింతలో నూకాలింకాలయం, కోట రాజగోపాల స్వామి ఆలయం, నగరం పట్టాభిరామ ఆలయంలో శ్రీశ్రీనివాసా భజన మండలి పేరిట పలు ప్రదర్శనలు ఇచ్చినట్టు బాలమిత్ర సంఘం వ్యవస్థాపకుడు చింతపట్ల బాబు తెలిపారు. బండారులంక పరిసర ప్రాంతాల్లో జరిగే ఉత్సవాల్లో సైతం ఈ బృందం ప్రత్యేక ప్రదర్శనలు ఇస్తోంది.

కొత్త బంగారు లోకం.. మీకు కావాలి సొంతం..



పాఠశాల చదువు అయిపోయింది. బడిబాటను వీడి.. కాలేజీ వైపు పయనం మొదలైంది. నూతన పరిచయాలు, స్నేహాలు, సరికొత్త ఆలోచనలు.. ఇప్పుడిప్పుడే కాలేజీలో అడుగు పెట్టే విద్యార్థులకు అన్నీ కొత్తగా, వింతగా 'హ్యాపీడేస్'లా అనిపిస్తాయి. ఇంటర్ విద్యార్థులకు ఇదో కొత్త అనుభవం. విద్యార్థుల జీవితాల్లో ఇంటర్ విద్య అత్యంత కీలకమైనది. ఇక్కడి నుంచే వారి భవిష్యత్తుకు బంగారు బాటలు పడతాయి. అంతేకాదు.. జీవితాన్ని తలకిందులు చేసే సమయం కూడా ఇదే. ఇప్పుడిప్పుడే ఇంటర్ కాలేజీల్లో చేరుతున్న వారు పలు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వీరిపై ఓ కన్నేసి ఉంచాలి. అప్పుడే పిల్లల భవిష్యత్తు కొత్త బంగారు లోకమై వెలుగుతుంది.

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

స్కూల్ లైఫ్‌కు ఫుల్‌స్టాప్ పడింది. కాలేజీ లైఫ్ మొదలైంది.. పదో తరగతి పరీక్షల్లో విజయం సాధించామనే ఆనందం.. కళాశాలల్లో చేరామన్న ఉత్సాహం ప్రతి ఇంటర్ విద్యార్థిలో కనిపిస్తుంటుంది. కొత్త, కొత్త పరిచయాలు, కాలేజీ వాతావరణం కలిగించే ఆనందం ఇలా అన్నీ సరికొత్త అనుభూతిని ఇస్తాయి. ఈ ఇంటర్ విద్యే ప్రతి విద్యార్థి జీవిత గమనాన్ని నిర్ణయిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. చక్కగా చదివి గట్టెక్కితేనే ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుంది. ఏ మాత్రం అశ్రద్ధ కొరవడినా జీవితం గాడి తప్పినట్టే. సినిమాల ప్రభావం, స్నేహితులే లోకంగా గడిపే సందర్భాలు ఇక్కడ సాధారణంగా కనిపిస్తుంటాయి. ఇదే సమయంలో స్నేహితులకు, అనవసర విషయాలకు అధిక ప్రాధాన్యమిచ్చి.. తల్లిదండ్రులు, అధ్యాపకులను నిర్లక్ష్యం చేస్తూ ఎక్కువమంది విద్యార్థులు ఉంటారు. ఈ సమయంలో ఒక నిర్దిష్టమైన లక్ష్యంతో అడుగులు వేస్తే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోగలమనే విషయాన్ని ప్రతి ఇంటర్ విద్యార్థి గుర్తుంచుకోవాలి.

ఎప్పటికప్పుడు నోట్స్..

ఇంటర్‌లో ప్రతి విద్యార్థి చదువుకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. స్కూల్‌లో పాఠ్యాంశాలకు, కాలేజీ పాఠ్యాంశాలకు మధ్య వ్యత్యాసం చాలా కనిపిస్తుంది. విధిగా తరగతులకు హాజరుకావడం, పాఠ్యాంశాలపై దృష్టిసారించాలి. అధ్యాపకులు ఇచ్చే నోట్స్‌ను ఎప్పటికప్పుడు చక్కగా రాసుకోవాలి. ముఖ్యంగా వారాంతపు పరీక్షలు నిర్వహిస్తే వాటిలో మంచి మార్కులు వచ్చేలా సాధన చేయాలి. సెలవు రోజులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. అలా చేస్తే విద్యార్థి ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించగలరు. క్రీడలు, లైబ్రరీలో పుస్తక పఠనం, స్నేహితులతో సబ్జెక్టులపై చర్చ, వినోదం వంటివి ఆహ్లాదంతో పాటు జీవితాన్ని ఆనందమయం చేస్తాయి.

- చదువుపై దృష్టిపెడితే అన్నీ 'హ్యాపీడేస్..'
- వ్యసనాలకు అలవాటు పడితే భవిష్యత్తు అంధకారమే
- తల్లిదండ్రులూ పిల్లలను గమనించాలి
- భవిష్యత్తుకు బంగారు బాట వేసుకునే దశ 'ఇంటరే'

చెడు వ్యసనాలు వద్దు..

జీవితాన్ని మలుపు తిప్పే ప్రమాదకరమైన చెడు వ్యసనాలు ఈదశలోనే ఎక్కువగా అలవాటు అవుతాయి. ముఖ్యంగా వాటి బారిన పడకూడదు. పడితే అంతే సంగతులు. అందుకే సిగరెట్, గుట్కాలు, మద్యం వంటి వాటికి దూరంగా ఉండాలి. ఇక అశ్లీలత అంశాలపై దృష్టి పెట్టినా, వేడుకల పేరుతో స్నేహితులు చెడు దారుల వైపు ప్రేరేపించినా వాటి జోలికి అస్సలు వెళ్లకూడదు. కాలేజీలు ఎగ్గొట్టి తిరిగే దశ కూడా ఇదే. ఈ సమయంలోనే విద్యార్థులు అల్లరిచిల్లరగా తిరిగేందుకు చూస్తుంటారు. స్నేహితుల ప్రభావం ఇలాంటి సందర్భంలో అధికంగా ఉంటుంది. మంచి భావాలున్న వారితో స్నేహం చేస్తే అంతా బాగుంటుంది. చదువుపై ఇష్టం, పెద్దలపై గౌరవం, సమాజంపై అవగాహన, అధ్యాపకులపై సదాభిప్రాయం ఉన్న వారితో స్నేహం చేయాలి.

లక్ష్యం వైపు అడుగులు..

మీ ప్రయాణం ఎప్పుడూ భవిష్యత్తులో ఉండే లక్ష్యం వైపు ఉండాలి. ఇంజినీరింగ్, మెడిసిన్, డిగ్రీ తదితర ఏ కోర్సుకైనా తొలి అడుగు పడాల్సింది ఇంటర్లోనే. కొత్తకొత్త స్నేహదనంతో నిండి కళాశాల జీవితం సక్రమంగా సాగితే ఒక బంగారులోకమవుతుంది. తప్పటడుగులు వేస్తే అధోగతి పాలవుతుంది. అలా లక్ష్యాన్ని నిర్ణయించుకుని ముందుకు సాగాలి. దీని కోసం రోజూ కొంత సమయం కేటాయించాలి. మీరు డాక్టర్ కావాలనుకుంటే.. రోజూ కొంత సమయం దానికి సంబంధించిన పుస్తకాలు చదవడం లేదా వీడియోలు చూడడం లాంటివి చూడాలి. ఇంజనీర్ కావాలనుకుంటే దానికి ఆ సబ్జెక్టులకు సంబంధించిన అంశాలపై దృష్టిపెట్టాలి. కెరియర్‌లో మీకంటే సీనియర్లతో మాట్లాడాలి. సబ్జెక్టుల్లో అనుమానాలు ఉంటే లెక్చరర్లను సంప్రదించాలి. మొత్తానికి ప్రణాళికాబద్ధంగా చదువుకుంటేనే భవిష్యత్తులో మీరు లక్ష్యాన్ని చేరుకోగలుగుతారు.

బరువు తగ్గితే.. 'బ్యాగు'ంటుంది..

- పుస్తకాల సంచి విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి..
- చిన్నారుల వెన్నెముకపై ప్రభావం చూపే ప్రమాదం
- తల్లిదండ్రులూ జాగ్రత్తలు తీసుకోండి.



(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

బండి గంటలు మోగాయి. బండెడు పుస్తకాలు.. బరువైన బ్యాగులతో పిల్లలు బడిబాట పడుతున్నారు. తమ పిల్లాడి బ్యాగు నిండా పుస్తకాలు చూసి.. అబ్బో! స్కూల్లో చాలా గట్టిగా పాఠాలు చెబుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు మురిసిపోతుంటారు. పిల్లల వీపుపై కిలోల కొద్దీ బరువైన స్కూల్ బ్యాగ్ మోయించడం సబబు కాదంటున్నారు వైద్య నిపుణులు. పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందంటున్నారు.

'భారం' కాకుండా..

చిన్నారులకు విద్య 'భారం' కాకూడదు. చదువులు 'బరువు'గా వారు ఫీల్ కాకూడదు. చాలా మంది విద్యార్థి మోసే బ్యాగ్ బరువును బట్టి అతడి చదువును అంచనా వేస్తారు. పిల్లలు బయటకు చెప్పలేని ఆ భారాన్ని మోస్తూ అనారోగ్యాలు కొని తెచ్చుకుంటారు. పిల్లలు ఆరోగ్యం కోసం శ్రద్ధ చూపే తల్లిదండ్రులు స్కూల్ బ్యాగ్ బరువు విషయంలో కూడా కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల్ని స్కూల్‌కు పంపేటప్పుడు అవసరమైన పుస్తకాలతోనే పంపాలి.

ప్రైవేటు మరీను..

ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులకు 'బరువు' బాధ్యతలు అధికం. చదువుల పేరుతో ఈ స్కూళ్లల్లో పుస్తకాలను అధికంగా కొనిపిస్తుంటారు. స్కూళ్లల్లో రెగ్యులర్ సిలబస్‌తోపాటు అసైన్‌మెంట్, ప్రాజెక్టులు, స్లిప్ టెస్టులు, క్లాస్ వర్క్, హోం వర్కు, రఫ్ కాపీ, గైడ్, డైరీ, డ్రాయింగ్, క్రాఫ్ట్, ఆర్ట్, జనరల్ నాలెడ్జ్, కంప్యూటర్ బుక్ ఇలా విద్యార్థులకు ప్రతి సబ్జెక్టుకు పది వరకు పుస్తకాలు ఇలా దాదాపు 40 పుస్తకాల కేటాయిస్తూ విద్యార్థులతో బరువులు మోయిస్తున్నారు. స్కూల్ బ్యాగ్ బరువు విద్యార్థి వయస్సు ఎత్తుకు తగ్గట్టు ఉండాలని, విద్యార్థి బరువులో పది శాతం మించకూడదనేది వైద్య నిపుణుల సూచన. అధిక బరువున్న స్కూల్ బ్యాగుల పిల్లల శారీరక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావంచూపే ప్ర మాదం ఉందని, ముఖ్యంగా వెన్నుముకపై భారమవుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు.

బరువు తగ్గాలంటే..

- పిల్లలకు అవసరమైన పుస్తకాలు, నోట్‌బుక్‌లు మాత్రమే స్కూల్‌కు తీసుకువెళ్లేలా చూడాలి. బ్యాగుల్లో వాటిని మాత్రమే ఉంచాలి.
- స్కూల్‌కు దగ్గరగా ఇల్లు ఉన్న పిల్లలు పొద్దున తరగతుల పుస్తకాలు మాత్రమే తీసుకువెళ్లేలా చూసి, లంచ్‌బ్రేక్ సమయంలో మధ్యాహ్నం తరగతులకు పుస్తకాలు తీసుకువెళ్లాలి.
- రేపు ఏయే పాఠాలు జరుగుతున్నాయో, ఏయే టీచర్లు సెలవులో ఉన్నారో, ఏ పుస్తకాలు అవసరమో ముందే పిల్లలకు చెప్పేలా ప్రణాళిక రూపొందించమని స్కూల్ యజమాన్యాన్ని అడగాలి.
- చాలా పాఠశాలల్లో క్లాస్ వర్క్, హోం వర్క్ అని రెండు వేర్వేరు పుస్తకాలు వాడమని పిల్లలకు సూచిస్తుంటారు. దానికి బదులు ముందు వైపు క్లాస్ వర్క్, వెనుక వైపు హోం వర్క్ రాసేలా చూడమని టీచర్లకు సూచించొచ్చు.
- కొన్ని పాఠశాలల్లో డబుల్ బ్యాగ్ సిస్టమ్‌ను అమలు చేస్తున్నారు. అంటే రోజువారీ పాఠ్య పుస్తకాలు అక్కడే పుట్టి, హోంవర్క్ పుస్తకాలు మాత్రం ఇంటికి తెచ్చుకునే వెసులుబాటు ఉంటుంది. ఇది ప్రైవేటు పాఠశాలల్లో కచ్చితంగా అమలయ్యేలా చూడాలి.

నో బ్యాగ్ డే..

వారానికి ఒకసారి, నెలలో రెండు రోజులు పిల్లలకు స్కూల్ బ్యాగ్ నుంచి మినహాయింపు ఇచ్చేలా చూడాలి. ఇవిఅమలు చేయాలనే ఆలోచనలు కొన్ని ప్రభుత్వాలు చేసినా అవి కార్యరూపం దాల్చడం లేదు. స్కూల్ బ్యాగ్‌లేని రోజు పిల్లలు ఆటలు, పాటలు, కథలు, బొమ్మలు.. వీటితో గడిపితే మానసిక వికాసం కలుగుతుం ది. బ్యాగ్ మోతతప్పి వెన్నుకువిశ్రాంతి లభిస్తుంది.

నల్సా పథకాలు ప్రజలకు చేరువకావాలి

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత



సదస్సులో ప్రసంగిస్తున్న పీడీజే సునీత

రాజమహేంద్రవరం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ(నల్సా) అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరువ కావాల్సిన అవసరం ఉందని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికారం సంస్థ చైర్‌పర్సన్ గంధం సునీత పేర్కొన్నారు. డీఎల్ఎస్ఏ, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా నల్సా వారి 'పేదరిక నిర్మూలన, మానవ అక్రమ రవాణా', లీగల్ సర్వీసెస్‌లో కొత్త మాడ్యూల్‌లపై ఏర్పాటు చేసిన సదస్సుకు ఆమె ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అంద జేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఉండే ఏడు న్యాయ సేవల పథకాలను ఇప్పుడు 14కు నల్సా పెంచిందన్నారు. జిల్లా స్థాయిలో డీఎల్ఎస్ఏ ద్వారా, మండల స్థాయిలో ఎంఎల్ఎస్ఏ ద్వారా అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామన్నారు. నేటి సమాజంలో చిన్నారులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చిన్నారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆలోచింపజేశాయని చెప్పారు. డీఎల్ఎస్ఏ ఏర్పాటు, కార్యకలాపాలు, న్యాయ సహాయం, వివిధ చట్టాలను సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మీ వివరించారు. అనంతరం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాలకు రుణాల నిమిత్తం రూ.5కోట్లు, మెప్మా ఆధ్వర్యంలో రూ.3.60కోట్ల చెక్కులను, దివ్యాంగులకు వినికిడి యంత్రాలు, వీల్‌చైర్లు, బ్రెయిలీ లిపి పుస్తకాలు, స్త్రీ నిధి కింద కెమెరా కొనుగోలుకు రూ.1 లక్ష చెక్కును పీడీజే అందజేశారు. తొలుతగా మెప్మా, డీఆర్‌డీఏ, వైద్య ఆరోగ్య, ఐసీడీఎస్, పోలీస్, డీఎల్ఎస్ఏ, వ్యవసాయ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని తిలకించారు. కార్యక్రమంలో ఎస్పీ నరసింహకిషోర్, పీడీ మూర్తి, కార్పొరేషన్ ఏసీ రామలింగేశ్వర్ పాల్గొన్నారు.

మొక్కల మాటున గంజాయి

- కడియంలో 326 కిలోల పట్టివేత



లారీలో తరలిస్తున్న గంజాయి

కడియం జూన్ 28(ఆంధ్రజ్యోతి): మొక్కలు మాటున గంజాయి కడియం మండలంలో మొక్కలు లోడుకు వచ్చిన లారీ అందులో గంజాయిని గుట్టుచప్పుడుకాకుండా పట్టుకువెళే ప్రయత్నం చేయడంతో దానిని చాలా చాకచక్యంగా ఎన్‌సీబీ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే రాజస్థాన్‌కు చెందిన సత్యనారాయణ మీరా, సునీల్ అనే ఇద్దరు మొక్కలు లోడు కోసం కడియం వచ్చారు. అయితే ఈ లారీని నేరుగా విశాఖఏజెన్సీకి తీసుకువెళ్లి గంజాయిని లోడుచేసుకుని వాటిలో మొక్కలు కవరింగ్ ఇచ్చి తిరిగి కడియం చేరుకున్నారు. దీనిని నార్కొటిక్ పోలీస్ విభాగం కనిపెట్టి చాకచక్యంగా పట్టుకుంది. లారీలో 326 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని నిందితులు ఇద్దరినీ అరెస్టు చేశారు. నిందితుల్లో సత్యనారాయణ మీరా అనే వ్యక్తి పాత నేరస్తుడని అతడిపై గతంలో గంజాయి కేసులు ఉన్నాయని కడియం సీఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు.

బ్లెసన్ కుటుంబానికి ఐజీ అశోక్ పరామర్శ



బ్లెసన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఐజీ అశోక్‌కుమార్

ఆలమూరు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఇటీవల కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ బ్లెసన్‌జీవన్ కుటుంబ సభ్యులను ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్ శనివారం పరామర్శించారు. ఆలమూరులోని కానిస్టేబుల్ బ్లెసన్ ఇంటికి విచ్చేసి బ్లెసన్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం బ్లెసన్ కుటుంబ సభ్యులతో ఐజీ మాట్లాడారు. ప్రభుత్వ పరంగా పూర్తి న్యాయం చేస్తామన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా తమ చిన్న కుమారుడికి పోలీసు ఉద్యోగం ఇప్పించాలని కోరడంతో మరికొన్నింటిని బ్లెసన్ కుటుంబ సభ్యులు ఐజీకి విన్నవించగా ఆ మేరకు చేయడానికి ప్రయత్నిస్తానని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఐజీ వెంట కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్, టౌన్ సీఐలు సీ హెచ్ విద్యాసాగర్, ఎం.శేఖర్‌బాబు, ఏఎస్ఐ సూర్యచంద్రరావు, పలువురు సిబ్బంది, నాయకులు చల్లా ప్రభాకరావు, వెత్సా నానాజీ తదితరులు పాల్గొన్నారు.

స్వల్పంగా పెరుగుతున్న
గోదావరి నీటిమట్టం

ధవళేశ్వరం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): గోదావరి నీటి మట్టం స్వల్పంగా పెరుగుతోంది. వర్షాకాలం ప్రారంభమైనా కొత్తనీటి ప్రవాహం చేరిక లేక గోదావరి ఇప్పటి వరకు ప్రశాంతంగానే ప్రవహించింది. పరివాహక ఎగువ ప్రాంతాలతో పాటు ఉపనదుల పరివాహకంలో కూడా సరైన వర్షపాతం నమోదు కాకపోవడంతో గోదావరి రంగు మారక నిశ్శబ్ద ప్రవాహంతో ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద ఒదిగిపోతుంది. ప్రస్తుతం కాటన్ బ్యారేజ్ నుంచి రైతు సాగునీటి అవసరాల కోసం డెల్టా కాలువల ద్వారా 10.500క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. గోదావరి నీటి మట్టం మరింత పెరిగితే పట్టిసీమ ద్వారా నీటిని కృష్ణా డెల్టాకు ఎత్తిపోయడానికి సిద్ధంగా ఉన్నారు. నీటి మట్టం తగు స్థాయిలో ఉండే విధంగా కాటన్ బ్యారేజ్ వద్ద గేట్లను మూసి వేసి చుక్కనీరు కూడా సముద్రంలోకి పోకుండా చర్యలు చేపట్టారు. ఎగువన భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 5అడుగులుగా ఉంది. గత ఏడాది ఇదే సమయానికి 11వేల క్యూసెక్కుల నుంచి డెల్టా కాలువలకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ధవళేశ్వరం వద్ద నీటి మట్టం 10.90 అడుగులుగా నమోదయింది.

సత్యదేవుడికి ప్రాకారసేవ

అన్నవరం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుడికి శనివారం ప్రాకార సేవ వేడుకగా జరిగింది. ఉదయం 10గంటలకు స్వామి, అమ్మవార్లను ప్రదానాలయం నుంచి తిరుచ్చివాహనంపై ఆశీనులు గావించి తూర్పురాజగోపురం వద్దకు తోడ్కొనివచ్చారు. పండితులు ప్రత్యేక పూజలనంతరం మంత్రోచ్చారణలు, బాజాభజంత్రీల నడుమ ముమ్మారు ప్రదక్షిణ జరిపారు.

ఆవిష్కరణలు, పరిశోధనలతోనే దేశాభివృద్ధి

- వికసిత్ భారత్-2047 మనందరి బాధ్యత
- న్యూక్లియర్ సైన్సు చదివితే మంచి అవకాశాలు
- జీజీయూ జాతీయ సదస్సులో నీతి ఆయోగ్ సభ్యుడు సారస్వత్



సారస్వత్‌ను సత్కరిస్తున్న జీజీయూ ఛాన్సలర్ చైతన్యరాజు

రాజానగరం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఆవిష్కరణలు, పరిశోధనలతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని నీతి ఆయోగ్ సభ్యుడు, ప్రఖ్యాత మిస్సైల్ శాస్త్రవేత్త, పద్మభూషణ్ అవార్డు గ్రహీత వీకే సారస్వత్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం వికసిత్ భారత్ ఎట్ 2047 కోసం పరిశోధన, ఆవిష్కరణను ఉపయోగించడం అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించే జాతీయ సెమినార్‌ను శనివారం సారస్వత్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వికసిత్ భారత్-2047 ఒక దృష్టి మాత్రమే కాదు, మనందరి బాధ్యత అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పరిశోధన అభివృద్ధికి రూ.1.27 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందన్నారు. ప్రతి విద్యార్థి, పరిశోధకుడు, కళాశాల, విశ్వవిద్యాలయం, ఔత్సాహికులు దేశ నిర్మాణంలో పాత్ర వహించాలన్నారు. విద్యామంత్రిత్వ శాఖ ఇప్పటికే మూడు వేలకు పైగా ఇనిస్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిళ్లను ఏర్పాటు చేసి జాతీయ ఆవిష్కరణ స్టార్టప్ విధానం ద్వారా విద్యార్థుల్లో ఔత్సాహికతను ప్రోత్సహిస్తోందన్నారు. మన జీడీపీలో 62 శాతం సేవల రంగం నుంచి, 14శాతం మాత్రమే తయారీ రంగం నుంచి వస్తోందని, ఇదొక ప్రధాన సమస్య అన్నారు. తమ దేశ జీడీపీలో చైనా 2.6 శాతం, దక్షిణ కొరియా 4.9 శాతం, ఇజ్రాయిల్ 6.3 శాతం పరిశోధనా రంగంపై ఖర్చు చేస్తుంటే మనం 0.64 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నామన్నారు. 1980 ముందు సాధారణంగా ఉన్న దక్షిణ కొరియా రెండు దశాబ్దాల్లో ఎలక్ట్రానిక్స్, బయోటెక్నాలజీ రంగాల్లో విశేషమైన పురోగతి సాధించిందన్నారు. ఆదేశ పరిశ్రమలు ఇన్‌హౌస్ రీసెర్చ్‌పై పరిశోధనలు చేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. మన దేశంలో మాత్రం పరిశోధనలు కేవలం ప్రభుత్వ రంగానికే పరిమితం అయ్యాయని, ఈ పరిస్థితి మారాలన్నారు. పరిశ్రమలు పరిశోధనలపై ఖర్చు చేయాలని సూచించారు. ప్రస్తుతం విద్యార్థుల దృష్టి కంప్యూటర్ సైన్సుపైనే ఉందని, ఇదే పరిస్థితి కొనసాగితే దేశంలో రైల్వేలు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు వంటి వాటికి మానవ వనరుల కొరత ఏర్పడుతుందన్నారు. 2047 నాటికి 100 గిగావాట్ల అణుశక్తి అవసరమని, అందుకే న్యూక్లియర్ సైన్సు చదివితే మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. నవీకరణను ఇక్రిమెంటల్ ఇన్నోవేషన్, బ్రేక్‌తూ ఇన్నోవేషన్ అని రెండు రకాలుగా చెప్పవచ్చన్నారు. ప్రస్తుతం దేశానికి రెండోది అవసరమైని, దీని ద్వారా అద్భుత ఫలితాలు సాధించవచ్చన్నారు. ఇన్నోవేషన్‌కి పెట్టుబడితో పాటు మార్కెట్ అవసరమన్నారు. సదస్సు కన్వీనర్ శిశిర్ సాహూ అన్వయాత్మక పరిశోధన ప్రాధాన్యతను, జ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థ వైపు దృష్టి సారించి, పరిశోధన పర్యావరణాన్ని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. సదస్సులో జీజీయూ ఛాన్సలర్ కేవీవీ సత్యనారాయణరాజు, ప్రోఛాన్సలర్ కే.శశికిరణ్ వర్మ, ఉపకులపతి యు.చంద్రశేఖర్, ప్రోవైస్ చాన్సలర్ కె.విజయ భాస్కరరాజు, డీన్లు, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, ఇతర విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

భక్తవత్సల గోవింద..

- వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తజనం
- స్వామి వారి ఒక్కరోజు ఆదాయం రూ.63.14 లక్షలు



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

ఆత్రేయపురం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): వాడపల్లి క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం అధిక సంఖ్యలో భక్తులు బారులు దీరి దర్శించుకున్నారు. ఈ స్వామి వారికి సందర్భంగా సుప్రభాతసేవ, ఐశ్వర్యలక్ష్మి హోమం, బాలభోగం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారిని వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో అలకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి తీరు వీధుల్లో ప్రదక్షిణలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తులభారాలు, కానుకలు సమర్పించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. వివిధ సేవల ద్వారా స్వామి వారి ఒక్కరోజు ఆదాయం రూ.63.14 లక్షలు లభించినట్టు ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.



ఆలయంలో కూచిపూడి నృత్యప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

కాగా స్వామి వారి ఆలయంలో ధర్మపథం కార్యక్రమంలో భాగంగా రాత్రి రాజమహేంద్రవరం శ్రీలక్ష్మీశ్రీనివాస కూచిపూడి నృ త్యాలయానికి చెందిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఓ చిన్నారి రెండు చేతులతో దీపాలు శిరస్సుపై బిందెలతో జ్యోతిని వెలిగించి చేసిన నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. చిన్నారులకు అధికారులు ప్రశంసాపత్రాలను అందించారు.

వైద్య, ఆరోగ్యశాఖ ఆర్‌డీగా
డాక్టర్ పద్మాశశిధర్



రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలోని ప్రాంతీయ వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం జోన్-2 రీజనల్ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ పద్మాశశిధర్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఈమేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయి. డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన పద్మాశశిధర్‌ను ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకుడు శ్రీకాంత్ రాజు, ఐఎన్‌టీయూసీ నాయకులు ఎంవీవీ సత్యనారాయణ, వైఎస్ఎన్ మూర్తి, రామచంద్రరావు, జయచంద్ర కలసి అభినందనలు తెలిపారు.

రవాణా వాహనాల ఫిట్‌నెస్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

జులై 1న 'చలో రాజానగరం' విజయవంతం చేయాలని అఖిల పక్ష నేతల పిలుపు



రాజమహేంద్రవరంలో ఐక్యత చాటుతున్న అఖిల పక్ష నేతలు

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): రవాణా వాహనాల ఫిట్‌నెస్ (బ్రేక్) రవాణా శాఖ అధికారుల నుంచి ప్రైవేట్ సంస్థలకు కూటమి ప్రభుత్వం అప్పజెప్పడం వల్ల రవాణా కార్మికులకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే ఆ విధానాన్ని ఉపసంహరించుకోవాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆనంద్ రీజెన్సీ పందిరి హాలులో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధర్, మాజీ డిప్యూటీ మేయర్ బాక్స్ ప్రసాద్ నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమాశంలో మాజీ ఎంపీలు ఉండవల్లి అరుణ్ కుమార్, మార్గాని భరత్‌రామ్, సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, డీసీసీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, ఆర్‌పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, కార్మిక సంఘాల నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడచినా రవాణా రంగ కార్మికులకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. రవాణా కార్మికులకు ఈ ఫిట్‌నెస్ విధానం వల్ల బాధ ఉన్నందువల్లే ఇంతమంది వచ్చారని త్వరలోనే దీనిపై సానుకూల నిర్ణయం ప్రభుత్వం నుంచి వస్తుందని ఆశిస్తున్నట్టు ఉండవల్లి అన్నారు. రవాణా కార్మికులకు అవసరమైన న్యాయ సహాయం చేయడానికి తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానన్నారు. ఏపీలో ప్రైవేటీకరణ విధానాన్ని ఉపసంహరించుకునే వరకు ఆందోళన చేయడానికి అందరూ సంసిద్ధం కావాలని మార్గాని పిలుపునిచ్చారు. కన్వీనర్లు వాసంశెట్టి గంగాధర్, బాక్స్ ప్రసాద్ మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ తరఫున తాము ఈ ఆందోళన చేపట్టడం లేదని, అందర్నీ కలిపి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. జూలై1న నిర్వహించే చలో రాజానగరం విజయవంతం చేయాలని తీర్మానించారు. ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం వెలువడితే చలో రాజానగరం కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సమావేశంలో ఏజీటీయూసీ నాయకుడు రెడ్డి రమణ, వైసీపీ నాయకులు వైకేఎల్, కేఎల్ నరసింహారెడ్డి, డీవీ రెడ్డి, ఐఎన్‌టీయూసీ ఉభయరాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.నారాయణరావు, ముచ్చకర్ల సత్యనారాయణ, పోలేపల్లి నాగేశ్వరరావు, ఆదినారాయణ, డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.

కన్ను పడితే.. ఇల్లు ఖాళీనే!

ముగ్గురు అంతర్ జిల్లా దొంగల అరెస్ట్

- రూ.65 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్



కాకినాడలో నిందితుల వివరాలు వెల్లడిస్తున్న కాకినాడ జిల్లా ఎస్పీ



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు

కాకినాడ క్రైం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ముగ్గురు కరుడు కట్టిన నేరస్థులు. వారు కన్ను పడిన ఇల్లు ఖాళీ కావాల్సిందే. ఆ అంతర్ జిల్లా దొంగలు 5 జిల్లాల్లో యథేచ్ఛగా 19 నేరాలకు పాల్పడి సుమారు రూ.65 లక్షల విలువైన 582 గ్రాముల బంగారు ఆభరణాలు, 12.500 కిలోల వెండి వస్తువులను అపహరించుకుపోయి జల్సాలు చేస్తూ కాకినాడ జిల్లా పోలీసులకు చిక్కారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితుల వివరాలను ఎస్పీ జి.బిందుమాధవ్ వెల్లడించారు. ఇటీవల కాకినాడ జిల్లా పరిసర ప్రాంతాల్లో రాత్రి, పగటిపూట దొంగతనాలు అధికం కావడంతో ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన ఆదేశాల మేరకు అడ్మిన్ ఎస్పీ ఎంజెవి భాస్కర్‌రావు పర్యవేక్షణలో కాకినాడ ఎస్‌డీపీవో మనీష్‌దేవరాజ్ పాటిల్, కాకినాడ రూరల్ సీఐ డీఎస్.చైతన్యకృష్ణ, క్రైం సీఐ వి.కృష్ణ తమ బృందాలతో కలిసి ఎక్కడికక్కడ నిఘాను పటిష్టం చేశారు. పోలీసులకు ముందుగా వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం రాత్రి పెట్రోలింగ్ చేసే క్రమంలో సాంకేతికత సహాయంతో తాళ్లరేవు మండలం జి.వేమవరం పంచాయితీ వీధిలో నివాసం ఉంటున్న 42 ఏళ్ల బొగడ శ్రీను అలియాస్ బట్టి శ్రీను అతడి సహచరులైన అనపర్తి మండలం కుతుకులూరుకు చెందిన 23 ఏళ్ల పాశి శేఖర్‌ను, అదే ప్రాంతానికి చెందిన ప్రస్తుతం పశ్చిమగోదావరి జిల్లా తణుకులో ఉంటున్న 24 ఏళ్ల పోతంశెట్టి సూర్యభాస్కర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించారు.

జైల్లో పరిచయం..యథేచ్ఛగా నేరాలు

ఈ విచారణలో బొగడ శ్రీను గతంలో తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లో 13 నేరాలకు పాల్పడి పామర్రు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక కేసులో ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించినట్టు ఎస్పీ వెల్లడించారు. అతడిపై కడియం పోలీస్‌స్టేషన్‌లో 26-2021గా సస్పెక్ట్ షీట్ ఉన్నట్టు చెప్పారు. అలాగే శేఖర్ గతంలో తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లో గతంలో నాలుగు నేరాలకు పాల్పడ్డాడు. సూర్యభాస్కర్‌రెడ్డి గతంలో తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లో 5 నేరాలకు పాల్పడ్డాడు కాగా తొలుత శేఖర్ సూర్యభాస్కర్‌రెడ్డి తండ్రి వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసేవాడు. ఈ క్రమంలో అక్కడ ట్రాక్టర్‌ను ఇద్దరు దొంగలించారు. ఆ కేసులో శేఖర్‌తో పాటు సూర్యభాస్కర్‌రెడ్డి జైలుకు వెళ్లారు. జైల్లో వారికి బొగడ శ్రీను పరిచయమయ్యాడు. ఈ ముగ్గురు బెయిల్‌పై బయటకు వచ్చారు. అయితే అప్పటికే సూర్యభాస్కర్‌రెడ్డి, శేఖర్‌పై అనపర్తి పోలీసులు నిఘా పెట్టారు. బొగడ శ్రీనుపై కడియం పోలీస్‌స్టేషన్‌లో సస్పెక్ట్ షీట్ తెరవడంలో అక్కడ నుంచి ఆలమూరుకు మకాం మార్చాడు. అక్కడ చిన్న కిరాణా కొట్టు పెట్టుకుని ఆ ముసుగులో దొంగతనాలు చేసేవాడు. తన నిజస్వరూపం తెలిసిపోతుందని తాళ్లరేవు మండలం జివేమవరానికి మకాం మార్చి స్నేహితులతో కలిసి నేరాలకు పాల్పడేవాడు.

పలు జిల్లాలో 19 నేరాలు...

అలా వారు కాకినాడ జిల్లాలో కరప, గొల్లపాలెం, కోరింగ, సర్పవరం పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 10 దొంగతనాలు... అంబేడ్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామ, రాయవరం పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 2 నేరాలు... తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పెరవలి, బిక్కవోలు, అనపర్తి పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 4 నేరాలు.. పశ్చిమగోదావరి జిల్లాల్లో ఇరగవరం, పెంటపాడు పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 2 నేరాలు, ఏలూరులోని చేబ్రోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక నేరం మొత్తంగా 19 ఇళ్ల నేరాలకు పాల్పడినట్టు ఎస్పీ వెల్లడించారు. నిందితులను కాకినాడ 7వ స్పెషల్ ఏజెఎఫ్‌సిఎం అండ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టులో హాజరుపర్చనున్నట్టు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సీఐ చైతన్య కృష్ణ, గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్‌కుమార్, కరప ఎస్ఐ టి.సునీత, హెచ్‌సీలు గొప్పు నరసింగరావు (చిన్నా), సీ.నారాయణరెడ్డి, పీసీలు చంద్రశేఖర్, శివప్రసాద్, ఫణీంద్ర, సురేష్‌కుమార్, రమణ, ఎన్ శ్రీనివాసరావులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో అడ్మిన్ ఎస్పీ ఎంజెవి భాస్కర్‌రావు, ఎస్‌బీ డీఎస్పీ సీహెచ్ శ్రీరామకోటేశ్వరరావు, సీఐలు అంకబాబు, వి.కృష్ణ ఉన్నారు.

తైక్వాండో పోటీల్లో లాహితితేజకు కాంస్యం

అంబాజీపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఉత్తరాఖండ్ హరిద్వారాలో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో కోనసీమ జిల్లా అంబాజీపేట శ్రీనివాస తైక్వాండో క్లబ్ క్రీడాకారిణి జి.లాహితి తేజ ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించింది. ఈనెల23 నుంచి 25 వరకు పోటీలు జరిగినట్టు సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు తెలిపారు. కాంస్యం సాధించిన తేజను ఉపాధ్యాయులు, కోచ్‌లు అభినందించారు.



కాంస్య పతకం సాధించిన లాహితితేజ

బ్రెయిన్ స్ట్రోక్‌తో రాజోలు ఎంపీపీ మృతి

నివాళులర్పించిన మంత్రి, ఎమ్మెల్యేలు



కేతా శ్రీను (ఫైల్)

రాజోలు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా రాజోలు ఎంపీపీ కేతా శ్రీను(56) బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆకస్మికంగా మృతిచెందారు. ఈనెల 24న రాజోలు మండల ప్రజాపరిషత్ మండల సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. అదేరోజు సాయంత్రం తన స్వగృహమైన తాటిపాక చేరుకున్న తరువాత బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. వెంటనే కుటుంబ సభ్యులు అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయన సెప్టెంబరు 24, 2021లో రాజోలు ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉంటూ టీడీపీలో చురుకైన వ్యక్తిగా పనిచేస్తున్నారు. కేతా భౌతిక కాయాన్ని శనివారం అమలాపురం నుంచి స్వగ్రామమైన తాటిపాకకు అంబులెన్సు తీసుకువచ్చారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ శ్రీను మృతదేహంపై టీడీపీ కండువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కన్నీటి పర్యాంతమయ్యారు. శ్రీను ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పార్టీ పటిష్టత కోసం కృషి చేశారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు. కుటుంబ సభ్యలకు ప్రగాడ సంతాపం తెలిపారు. రాజోలు, పి.గన్నవరం ఎమ్మెల్యేలు దేవవరప్రసాద్, గిడ్డి సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, దంతులూరి చంటిబాబు, మాజీ జడ్పీ చైర్మన్ నామన రాంబాబు, వైఎస్ ఎంపీపీలు పొలమూరి శ్యామ్ బాబు, యింటిపల్లి ఆనందరాజు, చాగంటి స్వామి, నాగిరెడ్డి గోపి, సూరిశెట్టి శ్రీనివాస్, సర్పంచ్ కోటిపల్లి రత్నమాల పరామర్శించిన వారిలో ఉన్నారు. ఎంపీపీ మృతి పట్ల అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ ఓ ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. కేతా శ్రీను మృతదేహానికి ఆదివారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.



ఎంపీపీ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

వ్యక్తిపై హత్యాయత్నం

కొత్తపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగుతున్న సమయంలో ఇద్దరి మధ్య జరిగిన వివాదంలో ఓ వ్యక్తిపై హత్యాయత్నం చేయగా తీవ్రగాయాలపాలయ్యాడు. వివరాల ప్రకారం... కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి శివారు నారాయణపురానికి చెందిన మానుపాటి రాజేష్, మోడేకుర్రుకు చెందిన పితాని సతీష్ కలిసి నారాయణపురం రాజేష్‌కు చెందిన చికెన్‌షాపులో మద్యం తాగు తుండగా వ్యక్తిగత విషయాలపై సతీష్ వ్యాఖ్యలు చేసి వాగ్వాదానికి దిగడంతో కోపానికి గురైన రాజేష్ సతీష్‌పై కత్తితో దాడి చేయగా మెడకు తీవ్ర గాయమైంది. సతీష్‌కు కొత్తపేట ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి రాజమహేంద్రవరం తరలించగా వైద్యులు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. సమాచారంతో కొత్తపేట ఎస్ఐ సురేంద్ర ఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు.

మలకపల్లిలో ఇద్దరు బాలికల అదృశ్యం

తాళ్లపూడి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వతరగతి చదువుతున్న ఇద్దరు బాలికలు శుక్రవారం నుంచి కనిపించడంలేదని వారి తల్లితండ్రులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మలకపల్లి హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న కండెల్లి గౌరిప్రియ, మెరిపో తేజస్విని శుక్రవారం ఉదయం యథావిధిగా పాఠశాలకు వెళ్లి సాయంత్ర ఇంటికి తిరిగిరాలేరు. వారి ఆచూకీ తెలియనందున తల్లితండ్రులు శనివారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ఎస్.అన్నవరంలో చోరీ

తుని రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని శివారు ఎస్.అన్నవరంలో చోరీ జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న కొప్పిశెట్టి లోకేష్ కిరాణాషాపులో షెట్టర్ పగలగొట్టి కౌంటర్‌లో ఉన్న రూ.30వేల నగదు దోచుకున్నారు. మరొకచోట స్కూటీ అపహరించారు.

బోటు పై నుంచి పడి కూలీ మృతి

కాకినాడ క్రైం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ ఏటిమొగ సమీపంలోని జగన్నాధపురం ఉప్పుటేరులో బోటుపై పనిచేస్తున్న శ్రీకాకుళానికి చెందిన చీడిపల్లి పరదేశి (48) ప్రస్తుతం జగన్నాధపురం సమీపంలో నివసిస్తున్నాడు. శుక్రవారం బోటుపై పని చేస్తూ ప్రమాదవశాత్తు బోటుపై నుంచి జారి పడి గల్లంతయ్యాడు. గజ ఈతగాళ్లు గాలించినా ప్రయోజనం లేకపోయింది. పరదేశి మృతదేహం శనివారం జగన్నాధపురం సమీపంలోని ఉప్పుటేరులో తేలింది. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

COMMERCIAL

For Corporate and Finance Offices, Banks, Dental & Cosmetology convience place with parking in Danavaipeta, 1600 Sft, 1st Floor. Rjy. Cont: 94 90 811 769 AJD:229880

వధువు కావలెను

కొప్పుల వెలమ కుస్టర్ క్రిష్టియన్స్ సెకండ్ మార్క్ వయస్సు 40 సం॥ ఎత్తు 5/5 చదువు M.B.A. హైదరాబాద్‌లో జాబ్ చేస్తున్న వరుడికి P.G చేసిన వధువు కావలెను. సెల్: 9676982230 Cast No Bar AJD:

వధువు కావలెను

కాపులు కన్వర్ట్ క్రిష్టియన్స్ సెకండ్ మార్క్ వయస్సు 34 సం॥ ఎత్తు 5/3 చదువు B.Tech M.B.A సాఫ్ట్‌వేర్ జాబ్ వరుడికి వధువు కావలెను. సెల్: 7794911019 AJD:

కావలెను

కాకినాడ మెయిన్ రోడ్డులో Jewelary & Textiles షోరూంలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. Qly. Inter Salary 16 వేలు, డిగ్రీ 18వేలు, డేటా ఎంట్రీ సిస్టమ్ ఆపరేటింగ్‌లో అనుభవం కలవారు కావలెను. శాలరీ రూ.22,000/- మరియు కాకినాడలో ఒక ఇంట్లో వంట మరియు ఇంటిలో పనులు చేయుటకు 35 సం॥ల లోపు ఆడ వంట మనిషి కావలెను. జీతం రూ.20వేలు కాకినాడ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సెల్: 6301943220, 8008440189 AJD:

సర్వీస్ చేయబడను

హౌసింగ్, తనఖా, పర్సనల్ బిజినెస్ స్థలం కొనుటకు, Plan Approval లేకపోయిన లోన్ సర్వీస్ చేయబడను. కాంటాక్ట్: 9603219323 AJD:

PLOT FOR SALE

గుంటూరు శిల్పారామంకు 3 కి.మీ. IRR 80 అ. రోడ్డు దగ్గర, పలకలూరు 150 అ. రోడ్డు మెగా వెంచర్‌లో, న్యూ సచివాలయం దగ్గర, కంతేరు, పొన్నెకల్లులో, VJA బందరు రోడ్డులో CRDA ప్లాటు. 70% బ్యాంక్‌లోన్ ✆ 99859 40379 AJB-132

LAND FOR SALE

Sale 2500 sq.yds. Converted Land (N/F) @ Nadakuduru, Kakinada, Suitable for Institutes, Hostels, Godowns Contact ✆ 96401 28519, 98480 11085 AJB-375

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం కలదు. జీతం 18k సంప్ర. 9848999184 / 9640648899 AJH-15081

4 Lines CLASSIFIED Rs.230/- Only

చిత్రాడలో మహిళ అనుమానాస్పద మృతి



పీబీసీ కాలువలో మహిళ మృతదేహం

పిఠాపురం రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం మండలం చిత్రాడ శివారు పీబీసీ కాలువలో మహిళ అనుమానాస్పద స్థితిలో మరణించింది. కాకినాడ రూరల్ మండలం ఎస్.అచ్యుతాపురం రావిశెట్టి వీధికి చెందిన యనమండ్ర లీలా సూర్యకిరణ్(38) భర్త కొంతకాలం క్రితం మరణించారు. ఆమె కుమార్తె విషయంలో ఇంట్లో గొడవ జరగడంతో 2రోజుల క్రితం ఇంటి నుంచి వచ్చేసినట్టు బంధువులు తెలిపారు. అప్పటి నుంచి వెతుకుతుండగా శనివారం ఉదయం పీబీసీ కాలువలో పడి ఉండగా పోలీసులు గుర్తించారు. ఆమె ఆత్మహత్య చేసుకుందా లేదా మృతికి ఇతర కారణాలు ఉన్నాయా అనే విషయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పిఠాపురం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

పాము కాటుకు మహిళ మృతి



సత్యవతి మృతదేహం

పి.గన్నవరం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం కె.ఏనుగుపల్లిలో శనివారం పాము కాటుకు మహిళ మృతిచెందింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన సానబోయిన సత్యవతి(44) మధ్యాహ్నం ఏనుగుపల్లి లంకలో పశువులమేత కోస్తుండగా తాచుపాము కాటేసింది. సమీపంలో ఉన్న పలువురు ద్విచక్రవాహనంపై ఇంటికి తీసుకొచ్చి విషయం చెప్పారు. బంధువులు హుటాహుటిన అక్కడి నుంచి చికిత్స నిమిత్తం పి.గన్నవరం సీహెచ్‌సీ తరలించారు. అప్పటికే ఆలస్యం కావడంతో చికిత్స పొందుతూ సత్యవతి మృతి చెందింది. సత్యవతి భర్త దింపు కార్మికుడు కాగా వారికి కుమారుడు రమేష్, కుమార్తె కనకదుర్గ ఉన్నారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ బి.శివకృష్ణ తెలిపారు.

గోదావరిలో దూకి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కాపాడిన యువకులు



చికిత్స పొందుతున్న శ్రీనివాసరావు

యానాం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): యానాం-ఎదుర్లంక వారధి పై నుంచి గోదావరిలో దూకి వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన యానాంలో జరిగింది. శనివారం మధ్యాహ్నం గోదావరిలో దూకిన వ్యక్తిని చూసిన యానానికి చెందిన యువకుడు మల్లాడి వెంకట్ తమ మిత్రులతో కలిసి అక్కడే ఉన్న సీగల్స్ బోటు సహకారంతో గోదావరిలో దూకిన వ్యక్తిని కాపాడి యానాం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అతడి వద్ద ఉన్న ఆధార్‌కార్డు ఆధారంగా కాకినాడకు చెందిన తలాటం శ్రీనివాసరావుగా గుర్తించి బంధువులకు సమాచారం ఇవ్వం డంతో వారు యానాం వచ్చి శ్రీనివాసరావును కాకినాడ ఆసుపత్రికి తీసుకెళ్లారు. శ్రీనివాసరావును కాపాడిన వెంకట్, స్నేహితులను పలువురు అభినందించారు.

గర్భిణి, శిశువు మరణంపై అధికారుల విచారణ



వేలచింతలగూడెంలో వారా లక్ష్మి కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న వైద్య సిబ్బంది

గోపాలపురం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఇటీవల తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో పురుడు పోసుకుంటూ ప్రమాదవశాత్తూ తల్లి, శిశువు మృతిచెందిన విషయం విధితమే. దీనిపై జిల్లా కలెక్టర్ పీ.ప్రశాంతి ఆదేశాల మేరకు డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో సంధ్య, డీఐవో కోమల శనివారం విచారణ చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం వేలచింతలగూడెం గ్రామానికి చెందిన వారా లక్ష్మి 2వ కాన్పు పురుడు పోసుకునేందుకు ఈనెల 24న మంగళవారం ఉదయం గోపాలపురం సామాజిక ఆరోగ్యకేంద్రంలో చేరింది. అయితే ప్రసూతి విభాగ మత్తు వైద్యులు 25వ తేదీ ఆసుపత్రిలో పురుడు పోసేందుకు సిద్ధం చేశారు. మత్తు మందుఇచ్చిన కొద్ది సేపటికే స్పృహ కోల్పోతున్నట్టు గమనించిన వైద్య సిబ్బంది వెను వెంటనే లక్ష్మికి కృత్రిమ ఆక్సిజన్ అందించి 108 వాహనంలో రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు లక్ష్మిని పరిక్షించి ప్రసవం కోసం ఆపరేషన్ చేసే సమయంలో లోపలలో ఉన్న కడుపులోని శిశువుతో పాటు లక్ష్మి చనిపోయినట్టు నిర్ధారించారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టినట్టు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో తెలిపారు. కుటుంబసభ్యులు తెలిపిన సమాచారాన్ని కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. అన్నదేవరపేట పీహెచ్‌సీ వైద్యురాలు స్వర్ణలత,ఆశా కార్యకర్తలు ఉన్నారు.

పిఠాపురంలో గుర్తు తెలియని మృతదేహాలు లభ్యం

పిఠాపురం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలో రెండు చోట్ల గుర్తు తెలియని వ్యక్తుల మృతదేహాలు కలకలం రేపాయి. సినిమాసెంటర్‌లోని డివైడర్ వద్ద ఒక వ్యక్తి మరణించగా, బైపాస్‌రోడ్డులోని బస్‌షెల్టర్ సమీపంలో సర్కిల్‌కార్యాలయానికి చేరువలో మరో వ్యక్తి మరణించి ఉండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారి గురించి ఏ వివరాలు తెలియరాలేదు. బిచ్చగాళ్లుగా భావిస్తున్నారు. మృతదేహాలను తరలించేందుకు పోలీసులు, మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చోరీ కేసులో నలుగురి అరెస్టు



రాజోలు పోలీసుస్టేషన్‌లో నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ నరేష్‌కుమార్

రాజోలు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా రాజోలు మండలం కూనవరంలో జరిగిన ఓ చోరీ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేశామని రాజోలు సీఐ టీవీ నరేష్‌కుమార్ శనివారం తెలిపారు. రాజోలు సర్కిల్ పోలీసుస్టేషన్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. కూనవరానికి చెందిన ఆర్.రామకృష్ణారావుకు చెందిన శ్రీవెంకటేశ్వరా రా అండ్ బాయిల్డ్ రైసుమిల్లుకు 2018 డిసెంబరులో ఆరుగురు వ్యక్తులు వచ్చారు. ఇన్‌కం ట్యాక్సు అధికారులమని చెప్పి రూ.19లక్షల నగదు, విలువైన భూమి పత్రాలు, ప్రాంసరీ నోట్లు, ఆధార్‌కార్డులు, బ్యాంకు చెక్‌బుక్కులు, బ్యాంకు పుస్తకాలను దౌర్జన్యంగా తీసుకుని కారులో పరారయ్యారు. రామకృష్ణారావు ఫిర్యాదు మేరకు రాజోలు పోలీసుస్టేషన్‌లో అప్పటి ఎస్ఐ ఎం.నాగరాజు కేసు నమోదు చేశారు. నిందితులు అప్పటి నుంచి తప్పించుకుని తిరుగుతున్నారు. 2020లో ఇదే తరహాలో తెలంగాణలోని గచ్చిబౌలీ పోలీసుస్టేషన్‌లో అరెస్టు అయి బెయిల్ విడుదలై పోలీసులకు కనపడకుండా తిరుగుతున్న మలికిపురం మండలం కేశనపల్లికి చెందిన వై.అరవింద్, గూడపల్లి పల్లిపాలేనికి చెందిన ఎస్.సందీప్, గూడపల్లికి చెందిన ఎం.మణికంఠ, పి.గన్నవరం మండలం పోతవరానికి చెందిన ఎన్.మురళీశ్రీధర్ శుక్రవారం సాయంత్రం శివకోటిలో నూతన హైవేపై ఉండగా రాజోలు ఎస్ఐ బి.రాజేష్‌కుమార్ తన సిబ్బందితో కలిసి చాకచక్యంగా పట్టుకున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్టు తెలిపారు. నలుగురు నిందితులను రాజోలు సీఐ సమక్షంలో కోర్టులో హాజరు పరిచారు. కేసును చాకచక్యంగా చేధించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

కేబుల్ కార్యాలయంలో అగ్నిప్రమాదం

రూ.20 లక్షల మేర నష్టం



ఆహుతైన కేబుల్ వైర్లు

అంబాజీపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు మార్కెట్‌కు వెళ్లే దారిలో ఉన్న కొత్తపల్లి కృష్ణమూర్తి డాబాలోని కేబుల్ కార్యాలయంలో శుక్రవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్ కారణంగా జరిగిన ఈ ప్రమాదంలో సిటికేబుల్‌కు సంబంధించి సెట్ ఆప్ బాక్సులు, యంత్ర పరికరాలు, వైర్లు, విలువైన ఆపరేటింగ్ సిస్టమ్ అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు రూ.20లక్షల మేర ఆస్తి నష్టం సంభవించిందని, ఈ కేబుల్ కార్యాలయం వద్ద సుమారు 3 గ్రామాలకు టీఎస్ఎన్ ద్వారా కేబుల్ నెట్‌వర్క్‌ను అందించడం జరుగుతుందని నిర్వాహకుడు పళ్ల సురేష్ తెలిపారు. పై అంతస్థులో ఉన్న వారికి ఏ ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అమలాపురం అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. సర్పంచ్ జల్లి బాలరాజు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీపతి ఘటన స్థలాన్ని పరిశీలించారు.

అంతర్వేది తీరాన అగ్గిబాట పురుగులు

పర్యాటకులను కుట్టడంతో మంటలు, దురదలు



సముద్రం ఒడ్డున కనిపించిన అగ్గిబాట పురుగు

అంతర్వేది, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది సముద్ర తీరంలో అగ్గిబాట పురుగులు ప్రత్యక్షమయ్యాయి. బీచ్‌లో స్నానాలు ఆచరిస్తున్న భక్తులు, పర్యాటకులు, జాలర్లు, మత్స్యకారులను ఈ పురుగులు తరచూ కనిపిస్తున్నాయి. ఎవరికైనా ఇవి తగిలినా, కుట్టినా ఆ భాగంలో వేడి మంటలు, దురదలు వస్తున్నాయని స్నానమాచరించేవారు వాపోతున్నారు. క్రిమికీటకాలు, అగ్గిబాట అనే విష పురుగులు కుట్టినప్పుడు దురదలు వస్తున్నాయని పర్యాటకులు వాపోతున్నారు. అంతర్వేది సాగర సంగమం వద్ద జెల్లీ ఫిష్‌లు (అగ్గిబాట) అనే విషపురుగులు రెండు రోజులుగా అధికంగా కనిపిస్తున్నాయి. వాతావరణంలో మార్పులు సంభవించినా, సముద్రంలో అలజడులు ఏర్పడ్డ ఈ విషపురుగులు ఒడ్డుకు వస్తుంటాయి. వాటిని ఎవరైనా పట్టుకున్నా, అవి మనుషులను కుట్టినా విపరీతమైన మంటలతో కూడిన దద్దుర్లు వస్తుంటాయి. ప్రమాదకర జీవి కానప్పటికీ అవి కుట్టిన చోట కొబ్బరినూనె రాసినా, ఉప్పునీటితో కడిగినా ఉపశమనం కలుగుతుంది. మరీ ఎక్కువగా దద్దుర్లు వస్తే వైద్యులను సంప్రదించాలి. సీ డ్రాగన్ ఫిష్ అని కూడా మత్స్యకారులు పిలుస్తున్నారు. శనివారం పదిమంది పైగా కుట్టడంతో పాలకొల్లు, భీమవరం ఆసుపత్రులకు వెళ్లినట్టు స్థానికులు తెలిపారు.

సూపర్ హిట్



శ్యాముల -	రాజమండ్రి
ఆనంద్ సినిమాస్-	కాకినాడ
దేవి సినిమాస్ -	కాకినాడ
వెంకట రమణ -	అమలాపురం
విజయ మహల్ -	మండపేట
సత్య -	పిఠాపురం
వీరభద్ర -	పెద్దాపురం
రాజవేణి -	జగ్గంపేట
శ్రీనివాస -	తాటిపాక
వెంకటేశ్వర -	రావులపాలెం
సూర్య సినిమ్యాక్స్ -	ఆర్.సి పురం
పద్మజా కాంప్లెక్స్ -	మల్కీపురం
సత్యచంద్ర -	కొత్తపేట
వీరేశ్వర -	యానాం

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణం పేరుతో మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టారు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ సాయిప్రసాద్, ప్రశ్నిస్తున్న కౌన్సిలర్లు

పెద్దాపురం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): భాగ్యనగర్ గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణం పేరుతో మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి గండికొట్టారని కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ ఆరోపించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశపు మందిరంలో వైస్‌చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ అధ్యక్షతన శనివారం సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కౌన్సిలర్ రాజశేఖర్ మాట్లాడుతూ సుమారు ఏడాదికిందట భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ సంస్థ పట్టణంలో పైప్‌లైన్ నిర్మాణానికి మున్సిపల్ కౌన్సిల్ అనుమతి కోసం దరఖాస్తు చేసిందని, అయితే దీనిపై అప్పటి కమిషనర్ పద్మావతిని మున్సిపాలిటీకి రావాల్సిన ఛార్జెస్‌ను కట్టించుకోవాలని కోరామని, అయితే ఆమె అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వ జీవో జారీ చేసిందని రాయల్టీ కట్టించుకోవాల్సిన అవసరంలేదని చెప్పి తమను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణం తరువాత రహదారులను మరమ్మతు చేస్తారని చెప్పారని, పైప్‌లైన్ నిర్మాణంచేసిన ప్రదేశంలో మరమ్మతులు అయ్యేవరకూ బ్యాంక్ గ్యారెంటీ ఇచ్చారని తెలిపారన్నారు. పక్కనే ఉన్న పిఠాపురం మున్సిపాలిటీకి ఇదే భాగ్యనగర్‌గ్యాస్ లిమిటెడ్ రూ.2.29కోట్లు చెల్లించారన్నారు. దీనిపై చర్యలు తీసు కోవాలన్నారు. కౌన్సిలర్ త్సలికి సత్య భాస్కరరావు మాట్లాడుతూ తాగునీటి ట్యాంకులవద్ద పరిశుభ్రంగా ఉండడం లేదన్నారు. తాగునీటికి సింగిల్ మోటార్‌తోనే కొనసాగిస్తున్నారని, దీంతో తాగునీటి సరఫరాకు ఇబ్బంది ఎదురవుతోం దన్నారు. కౌన్సిలర్ పప్పల దుర్గారావు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెలో ఉన్న కారణంగా పట్టణంలో వీధిలైట్ల నిర్వహణ సరిగా ఉండడం లేదని, దీంతో లైట్లు వెలగక ఇబ్బందులు పడుతున్నారని, ఫాగింగ్ చేయాలని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. కౌన్సిలర్ అరెళ్ల వీర్రాఘురావు మా ట్లాడుతూ ఎవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం తమకు అందించిన మొక్కలను ఎందుకు ఇచ్చారో తెలియడంలేదని, వాటి సంరక్షణ బాధ్యత ఎవరు చూడాలని అధికారులను నిలదీశారు. అనంతరం పలు సమస్యలపై కౌన్సిలర్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపల్ డీఈ ప్రకాశరావు, మేనేజర్ జ్యోతీ రాణి, ఆర్వో అచ్యుతరాజు, ఆర్ఐ గంగాధర్, టీపీవో ఫణికుమార్, బి.ఆదినారాయణ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఐదుపేటల కమిటీల నియామకం

కాకినాడసిటీ, జూన్28(ఆంధ్రజ్యోతి): మాదిగ సామాజికవర్గం అధికంగా గల కాకినాడ అర్బన్ నియోజకవర్గ పరిధిలోని ఐదు పేటలలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కమిటీలను నియమించారు. ఈమేరకు శనివారం స్థానిక అన్న మ్మఘాటీ సెంటర్‌లోని బాబూ జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఐదు పేటలకు సంబంధించిన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జి సూరిపాక వాసుదేవరావు, విశిష్ట అతిథులుగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు డోకుబుర్ర భద్రం మాస్టారు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు వల్లూరి సత్తిబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్ పాల్గొన్నారు. సమావేశంలో అతిథులు మాట్లాడుతూ జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో అన్ని సామాజిక వర్గాలతో కలిసి విజయ వంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి రాజా, ఎంఎస్పీ సీనియర్ మిరియాల వీరబాబు, కొమ్ముకూరి నాగేశ్వరరావు, పువ్వల సత్యనారాయణ, మో టుకూరి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంలో వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు

పిఠాపురం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం పట్టణంలోని చింతావారివీధిలో వేంచేసి ఉన్న మహాలక్ష్మీ గణపతి సహిత సీతారామాంజనేయస్వామి ఆలయంలో వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి భక్తులు దర్శించారు. ఆలయ ప్రాంగణంలో మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చనలు జరిగాయి. కుంకుమపూజల్లో పాల్గొనేందుకు భక్తులు అధికంగా తరలి వచ్చారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సీఎస్సార్ నిధులతో నిర్మించిన పబ్లిక్ పార్కు ప్రారంభం

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నానాజీ

కాకినాడరూరల్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కాకినాడరూరల్ మండలంవాకలపూడి వినాయక రామకృష్ణనగర్‌లో రూ.60,00,000 కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ సీఎస్సార్ నిధులతో నిర్మించిన పబ్లిక్‌పార్కును కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ కోరమండల్ కంపెనీ తమ వ్యా పారాభివృద్ధితోపాటూ పరసరప్రాంతాల అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమన్నారు. ఈప్రాంతంలో వ్యాపారాలు చేసుకుంటున్న ఇతర కంపెనీలు కూడా రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. అనంతరం కోరమండల్ కంపెనీ హెడ్ సీహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ కంపెనీ పరిసరప్రాంతాల్లో గల గ్రామాల్లో ఇప్పటివరకూ తాముచేపట్టిన పలు అభివృద్ధి పనులను వివరించారు. రాబోవు రోజుల్లో కూడా తాము పూర్తిగా సహకారమందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు శిరంగు శ్రీనివాసరావు, పాండ్రంకి రాజు, పుల్ల శ్రీరాములు, మాదారపు తాతాజీ, మాతా లక్ష్మణ్, సీతయ్యదొర, తాటికాయల వీరబాబు, ఎంపీడీవో పి.సతీష్, పంచాయతీ కార్యదర్శి పి.పాండురంగారావు, వీఆర్కేనగర్ అసోషియేషన్ సభ్యులు, కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.



పబ్లిక్ పార్క్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పంతం నానాజీ, కోరమండల్ అధికారులు

పేదలపాలిట వరం సీఎం సహాయనిధి

● సిటీ ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ సిటీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పేదలపాలిటవరం సీఎం సహాయనిధి అని కాకినాడసిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ డివిజన్లకు చెందిన ఏడుగురు బాధిత కుటుంబాలకు వైద్యం నిమిత్తం రూ.15 లక్ష ల చెక్కులను అందజేశారు. ఆయా డివిజన్ల టీడీపీ నాయకులు పినపోతు సూర్యారావు, అంగాడి దుర్గారావు, వనమాడి ధర్మారావు, ఓలేటి పాండురంగ, సేరుశ్రీను, కేశంగి ప్రసాద్, గుమ్మళ్ల చిన్న, గెద్దం పూర్ణ చంద్రశేఖర్, పాలిక నాని, ఏరిపిల్లి రాము, మూగు రాజు, సతీష్, సన్ని, సుబ్బారావు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు వైద్యం నిమిత్తం చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

మత్స్యకారులు వేటకు వెళ్లేటప్పుడు భద్రతా ప్రమాణాలు పాటించాలి

● ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ సూచన



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ

కాకినాడ సిటీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా భద్రతా ప్ర మాణాలు పాటించాలని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ సూచించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన భద్రతా ప్రమాణాలపై ఇండియన్ కోస్ట్‌గార్డ్ స్టేషన్ కాకినాడ ఆధ్వర్యంలో శనివారం స్థానిక జగన్నాధపురంలోని రాష్ట్ర మత్స్య సాంకేతిక పరిజ్ఞాన శిక్షణా సంస్థ ('ఎస్ఐఎఫ్‌టీ)లో స్పెషల్ కమ్యూనిటీ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి సంస్థ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అంజలి అధ్యక్షత వహించా రు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ పద్మశ్రీ మాట్లాడుతూ సముద్రంలో వేటకు వెళ్లేటప్పుడు బోటులోని ట్రాన్స్‌పాండర్‌ను ఆన్‌చేసి ఉంచుకోవాలన్నారు. ఈ పరికరం సముద్ర జలాల్లో మనదేశ హద్దులుదాటి వేరే దేశం హద్దుల్లోకి చేరుతున్నప్పుడు సిగ్నల్‌ద్వారా సంకేతం ఇస్తుందన్నారు. తద్వారా బోటులోని మత్స్యకారులు అప్రమత్తమై వెక్కి రావచ్చన్నారు. అలాగే సముద్ర తీర మత్స్యకార గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు రూ.30 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే ఆయా గ్రామాల్లో పనులు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ సందర్భంగా కోస్ట్ గార్డ్ అధికారులు సముద్రంలో ప్రమాద సమయంలో ట్రాన్స్ ఫాండర్లు, లైఫ్‌సేవర్ ఎక్విప్‌మెంట్ ఎలా వాడాలో వివరించారు. అనంతరం శ్రీ సూర్య ఐకేర్ డాక్టర్ రామ్‌ప్రకాష్ ఆధ్వర్యంలో మత్స్యకారులకు కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వైడీ రామారావు, కోస్ట్ గార్డ్ కమాండెంట్ రాజేందర్‌కుమార్, కెప్టెన్ శ్రీనివాస్, సేఫ్టీ ఏడీ కృష్ణారావు, డీఎఫ్‌వో, మత్స్యకార సంఘాల నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

నాలుగు సిమెంట్ సోఫాల వితరణ

కరప, జూన్ 28(ఆంధ్రజ్యోతి): స్థానిక గంటాలమ్మ, సాయిబాబా ఆలయాలకు చేయూత స్వచ్ఛ ంద సంస్థ ఆర్థిక కార్యదర్శి చింతా నారాయణమూర్తి నాలుగు సిమెంట్ సోఫాలను వితరణ చేశారు. తన తల్లి చంద్రావతి వర్ధంతి సందర్భంగా శనివారం ఆలయ కమిటీ సభ్యులకు స్థానిక హైస్కూల్ హెచ్ఎం నాగం రాజరాజేశ్వరిదేవి వీటిని అందించినట్టు నారాయణమూర్తి తెలిపారు. ఈ గుడుల వద్ద అన్నదానం జరిగే సమయంలో పేదలు కూర్చుని భోజనం చేసేందుకు వీలుగా వీటిని సమకూర్చినట్టు ఆయన చెప్పారు. మాజీసర్పంచ్ పోలిశెట్టి తాతీలు, సీనియర్ జర్నలిస్టులు అనిశెట్టి ప్రసాద్, చోడిశెట్టి అబ్బు, ఆలయ ధర్మకర్త ఉయ్యూరి రామచంద్రరావు, గ్రామస్తులు మాదవరపు ప్రసాద్, చిన్నారి మురళీకృష్ణ, మంచాల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

బాలల కేంద్రానికి పరుపుల అందజేత

కార్పొరేషన్(కాకినాడ), జూన్ 28(ఆంధ్రజ్యోతి): రోటరీ కాకినాడ సెంట్రల్ క్లబ్ తమ సేవా పథకంలో భాగంగా భాస్కర్‌నగర్‌లోని పరివర్తన బాలల కేంద్రానికి శనివారం 30 పరుపులను విరాళంగా అందజేశారు. క్లబ్ ప్రెసిడెంట్ బంగారు కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన క్లబ్ సెక్రటరీ ప్రసాద్, ప్రాజెక్టు డైరెక్టర్ హరిబాబు, ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ఏపీ టిడ్కో చైర్మన్ పూజలు



పిఠాపురం శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానంలో పూజలు చేస్తున్న ఏపీ టిడ్కో చైర్మన్ అజయకుమార్

పిఠాపురం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పిఠాపురంలోని ఆలయాలను ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయకుమార్ శనివారం సందర్శించారు. పట్టణంలోని శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానంలో తన సతీమణితో కలిసి శ్రీపాదశ్రీవల్లభులు, దత్తాత్రేయుడు, నృసింహ సరస్వతులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్.సౌజన్య టిడ్కో చైర్మన్ దంపతులను శేషవస్త్రాలతో సత్కరించి శ్రీపాదవల్లభుల చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. అనంతరం పాదగయ క్షేత్రంలోని కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహూతికాఅమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. వేదపండితులు క్షేత్ర ప్రాశస్త్యాని వివరించి ఆశీర్వచనాలు పలికారు. ఆలయ ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావులు టిడ్కో చైర్మన్ దంపతులను శేషవస్త్రాలతో సత్కరించి స్వామి, అమ్మవార్ల చిత్రపటాలను అందజేశారు.

గొల్లప్రోలురూరల్ : గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలోని అపర్ణాదేవి ఆలయాన్ని ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ దంపతులు, జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావులు సందర్శించారు. అపర్ణాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ కమిటీ చైర్మన్ కుంపట్ల సత్యనారాయణ, సభ్యులు, ప్రదాన అర్చకుడు ఆకొండి ప్రభాకరశాస్త్రిలు శేషవస్త్రాలతో సత్కరించారు.

శృంగారవల్లభస్వామి సన్నిధిలో...

పెద్దాపురం: తిరుపతి శృంగారవల్లభస్వామి సన్నిధిలో ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ఈవో వడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అలాగే వేదా శీర్వచనం చేసి ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు), తిరుపతి సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సామర్లకోట: రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ సతీసమేతంగా సామర్లకోట కుమార రామభీమేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ తుమ్మల రామస్వామి వెంట పాల్గొని టిడ్కో చైర్మన్ అజయ్‌కుమార్ దంప తులను తీసుకుని రాగా ఆలయంవద్ద ఈవో బళ్ళ నీలకంఠం తదితర వేదపండితులచే సాద రంగా స్వాగతం పలికారు. ముందుగా ఉపాలయాలలో దేవతామూర్తులనుదర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి రూ.10,116లు విరాళంగా అందజేశారు. ఈ జనసేన నాయకులు పిఠాపురం ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, సరోజా వాసు, వర్రే సతీష్, అత్తిలి కృష్ణ, పెంకే వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

మీ మోసాలపై మాట్లాడాలంటే రోజులు చాలవు

● జగన్‌పై మాజీ ఎమ్మెల్యే వర్మ ఫైర్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): అరాచకాలు, దౌర్జన్యాలు, దందాలు, అక్రమాలతో వైసీపీ పాలన సాగిందని, మీరు సాగించిన అరాచక పాలన, మోసాలపై మాట్లాడాలంటే రోజులు సరిపోవంటూ మాజీ సీఎం జగన్‌పై పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్‌వర్మ తీవ్రంగా మండిపడ్డారు. పిఠాపురం పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయిదేళ్ల పాలనలో ప్రజలను పిప్పిచేసి దౌర్జన్యాలు, అవినీతిలో వేలాది కోట్ల రూపాయలను జగన్, అప్పటి మంత్రులు వెనకేసుకున్నారని ఆరోపించారు. సీఎం చంద్రబాబుతోపాటు ఏ ఒక్కరినీ రోడ్డుపై తిరగనివ్వలేదని, అనేక అడ్డంకులు సృష్టించి, నిర్బంధాలు పెట్టారని, నారా లోకేష్ పాదయాత్రపై దాడులు చేశారని తెలిపారు. ఇప్పుడు వైసీపీ నాయకులు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని చెడగొట్టేందు కు జగన్ వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ శాంతిభద్రతల సమస్య సృష్టిస్తున్నారని చెప్పారు. బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ పథకం మోసాలు గురించి ప్రజల్లో తీసుకువెళ్లతామని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు.

వైసీపీ మాఫియా ఇంకా వీడలేదు

జగన్‌పాలనలో వైసీపీ నాయకులు మాఫియాగామారి రాష్ట్రంలోగనులు, కొండలు అడ్డగోలుగా దోచేశారని వర్మ ఆరోపించారు. గొల్లప్రోలు మండలం కొడవలిలో బౌద్ధ ఆరామాలు ఉన్న కొండపై తవ్వకాలపై నాటి వైసీపీ ప్రభుత్వమే రాయలసీమ నాయకులకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. అక్కడ సాగుదారులు జీవనాధారమైన వేలాది మామిడి, జీడిమామిడి చెట్లును తొలగించారని చెప్పారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పురావస్తుశాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ తవ్వకాలు సాగిస్తున్నారని, అందుకే తాను జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ప్రతి ఇంటికీ వెళ్లి కార్యక్రమాలు వివరించాలి

● శిక్షణా తరగతుల్లో మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఇంటికీ వెళ్లి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరించాలని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ సూచించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై పిఠాపురం మునిసిపల్ కల్యాణమండపంలో బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జిలకు శనివారం సాయంత్రం నిర్వహించిన శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు. ఒక ఏడాదిలోనే రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు. వీటిపై ప్రతిఒక్కరి అభిప్రాయం తెలుసుకోవడంతోపాటు వాటిని ప్రత్యేకంగా ఇచ్చిన యాప్‌లో నమోదు చేయాలని చెప్పారు. ఇళ్లకు వెళ్లిన సమయంలో ప్రజలు చెప్పే సమస్యలను తెలుసుకోవాలని తెలిపారు. నూరుశాతం గృహాలను సందర్శించే విధంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

● ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

పెద్దాపురం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): రిసోర్స్ పర్సన్‌లు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నిమ్మ కాయల చిన రాజప్ప అన్నారు. పట్టణంలో మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామితో కలిసి ఆయన ట్యాబ్‌లను శనివారం పంపిణీ చేశారు.

ట్యాబ్‌ల పంపిణీద్వారా మహిళలు డి జిటల్ సేవలకు మరింత చేరువై స్వయం ఉ పాధి వ్యాపారాలను స్వయం సహాయక సం ఘాలకు చెందిన మహిళలు అభివృద్ధి సాధించే దిశగా వారికి సహకరించాలన్నారు. కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ కె.శ్రీకాంత్ రెడ్డి, పోలమరశెట్టి సత్తిబాబు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటలు సాగు చేయాలి: డ్వామా పీడీ

గొల్లప్రోలురూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఉద్యానవన పంటల సాగుకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకుని పంటలు వేయాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ అడపా వెంకటలక్ష్మి సూచించారు. గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామంలో ఇళ్ల వద్ద ఉపాధి పథకం ద్వారా నిర్మించుకున్న కంపోస్టు పిట్లు, పొలాల్లో తవ్విన ఫారం పాండ్‌లను ఆమె శనివారం పరిశీలించారు.మామిడిమొక్కలు చుట్టూ ట్రెంచ్ కటింగ్ పనులను ఉపాధి పథకంలో ప్రతిపాదించాలని ఆదేశించారు. ఉద్యానవన పంటల సాగు ద్వారా అధిక ఆదాయం వస్తుందని తెలిపారు. ఆమె వెంట ఏపీవో గంగాభవానీ, జేఈ రాంజీ, సాంకేతిక సహాయకుడు ప్రవీణ్, క్షేత్రసహాయకుడు రాఘవ ఉన్నారు.

ప్రైవేట్ పాఠశాలలో పేదలకు విద్య అందిస్తాం

● ఎంపీ సానా సతీష్‌బాబు



ఎంపీ సతీష్‌బాబు కార్యాలయంలో బాధితులు

సామర్లకోట, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఆర్టీఈ చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేదలకు విద్యనం దించేందుకు సుప్రీంకోర్టు ఉత్తర్వులు అమలయ్యేలా విద్యాశాఖాధికారులకు ఆదేశాలివ్వనున్నట్లు రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు హామీ ఇచ్చారు. శనివారం ఈమేరకు కాకినాడ జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి బాధితులు ఎంపీ సతీష్‌బాబుకు ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్లకు పెడుతున్న ఇబ్బందులను వివరించారు. క్యాంపు కార్యాలయ ఇంచార్జి మేకా లక్ష్మణమూర్తి ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎంపీ స్పందించారు. సత్వరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బాధితులతో ఎంపీ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సోమవారంనాటికి విద్యాశాఖ ఇందుకు సంబంధించి ఆదేశాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటానని ఎంపీ సతీష్‌బాబు తెలిపారు.

శ్రీనివాసరావుకు డాక్టరేట్ అందజేత



శ్రీనివాసరావుకు డాక్టరేట్ అందజేస్తున్న దృశ్యం

సామర్లకోట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ప్రతినిధి అమలకంటి శ్రీనివాసరావుకు శనివారం తమిళనాడు రాష్ట్రం హోసూరులో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్ర మంలో గౌరవ డాక్టరేట్ అందజేశారు. అంతర్జాతీయ సంస్కృతి, పరిశోధన విశ్వవిద్యాలయం నిర్వాహకులు, రియాలిటీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుంచి ఈ మేరకు శ్రీనివాసరావుకు పంపిన ఆహ్వానంతో హోసూరు కార్యక్రమానికి హాజరయ్యారు. సామాజిక సేవ, దైవత్వం విభాగాలలో ఈడాక్టరేట్ అందజేస్తున్నట్లు హోసూరు విశ్వ విద్యాలయం ప్రతినిధులు చెప్పారు. ఏపీ విశ్రాంత జడ్జి డాక్టర్ జె. హరి జోస్, ఐఎస్‌టీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెపి. మనోకరన్, ఏపీ టానా, డాక్టర్ ఎస్‌బీ చబ్బీ, పూన మ్‌మౌర్య, గీతాకృష్ణలు శ్రీనివాసరావుకు గౌరవ డాక్టరేట్ అవార్డు అందజేసి ఘనంగా సత్కరించారు.

పిఠాపురంటౌన్ కమిటీల ఎన్నికల పరిశీలకుడిగా సాయిబాబు.



మాజీ ఎమ్మెల్యే వర్మను కలిసిన పిఠాపురం టౌన్ కమిటీల ఎన్నికల పరిశీలకుడు సాయిబాబు

కాకినాడసిటీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ పిఠా పురం టౌన్‌కమిటీల ఎన్నికల పరిశీ లకుడిగా నియమితులైన జిల్లా టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు గదుల సాయిబాబు శనివారం టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను మర్యా దపూర్వకంగా కలిశారు.



శృంగార వల్లభస్వామి

శృంగార వల్లభస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

పెద్దాపురం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని తిరుపతి శృంగారవల్లభస్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. స్వామివారి దర్శనానికి భక్తులు తె ల్లవారుజామునే బారులు తీరారు. సుమారు 12వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారని తెలిపారు. దేవస్థానం అర్చకులు పెద్దింటి పురుషోత్తమా చార్యులు, నారాయణాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రూ.2,50,681 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు

మరిడమ్మ సన్నిధిలో జిల్లా జడ్జి పూజలు

మరిడమ్మ సన్నిధిలో స్థానిక ఏడవ అదనపు జిల్లా జడ్జి చంద్రమౌళీశ్వరి, రాజ మహేంద్రవరం తొమ్మిదవ అదనపు జిల్లా సెషన్స్ కమ్ ఫ్యామిలీ కోర్టు జడ్జి ఎం. మాధురి శనివారం అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ఏసీ కె.విజయలక్ష్మి వారికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. వేదాశీర్వచనంచేసి ప్రసాదాలను, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

30న వికాసలో జాబ్‌మేళా

కాకినాడ సిటీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 30న కాకినాడ వికాస కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె లచ్చారావు తెలిపారు. ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీల్లో మెకానికల్ ట్రైనీ టెక్నీషియన్, బిజినెస్ డవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, స్టోర్ మేనేజర్, టెలీ సేల్స్ రిప్రజెంటెటివ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ఈ ఉద్యోగాలకు ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లమో, బీటెక్ ఉత్తీర్ణులైన 35సంవత్సరాల్లోపు అభ్యర్థులు అర్హులన్నారు. వీరికి నెలకు రూ.12వేల నుంచి రూ 25వేల వరకు జీతం, ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుం దన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు సోమవారం ఉద యం 9గంటలకు సర్టిఫికెట్ల జెరాక్స్‌లతో కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం వద్దకు హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్: 7799376222లో సంప్రదిం చాలన్నారు.

ఒటాలజీ వర్క్‌షాప్ ప్రారంభం

జీజీహెచ్(కాకినాడ) జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడలో శనివారం చెవి ఆరోగ్యాన్ని అధ్యయనం చేసే శాస్త్రం (ఒటాలజీ) ఆధ్వర్యంలో వర్క్‌షాపు నిర్వహించారు. స్థానిక కుళాయి చెరువు ప్రాంగణంలోని ఫ్యాబిన్ కన్వెన్షన్ హాల్లో ది అసోసియేషన్ ఆఫ్ ఓటోలేరంగ్నోలజిస్ట్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్‌శాఖ (ఏఓఐఏపి), టీమ్ ఈఎన్‌టీ కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాపును నిర్వహించారు. శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు జరుగనున్న ఈ వర్క్‌షాపులో రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి 400మందికి పైగా ఈఎన్‌టీ వైద్యులు హాజరయ్యారు. తమిళనాడుకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ విజయేంద్ర ఆధ్వర్యంలో డాక్టర్ వినయ్, డాక్టర్ సంగీతాలు లైవ్ సర్జికల్ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపులో చెవి నిర్మాణం, వ్యాధులు, నూతన వైద్య విధానాలు, రోబోటిక్ ప్రక్రియలపై అసోసియేట్‌లు, అసిస్టెంట్‌లు, పీజీలకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు.

మున్సిపల్ మేనేజర్‌గా హరిమోహన్

పిఠాపురం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం మునిసిపల్ మేనేజర్‌గా కడియం హరిమోహన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన మండపేట మునిసిపల్ మేనేజర్‌గా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో పిఠాపురంలో పనిచేశారు. ఈయనను కార్యాలయ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అంతరం హరిమోహన్ కమిషనర్ కనకారావును కలిశారు.



Anand CINEMAS (4 SCREENS) Experience it in 4K Dolby Atmos | DEVI CINEMAS (4 SCREENS) Experience it in 4K Dolby Atmos

KAKINADA

BOOK YOUR TICKETS on district (paytm) APP

Anand Cinemas	Devi Cinemas
KANNAPPA (TEL) (U/A) 11-00AM, 2-45PM, 6-30PM, 10-15PM	KANNAPPA (TEL) (U/A) 11-00AM, 2-45PM, 6-30PM, 10-15PM
F1 THE MOVIE (U/A) (TEL) 11-30AM, 2-15PM, 6-30PM, 9-30PM	MAARGAN (TEL) 11-30AM, 2-45PM 6-30PM, 9-30PM
MAARGAN (U/A) (TEL) 11-40AM, 2-40PM, 6-40PM, 9-40PM	MAA (HINDI) 11-45AM, 2-20PM, 6-45PM, 9-00PM
KUBERAA (TEL) 11-20AM, 3-00PM, 6-45PM, 10-15PM	

శ్రీ వీర వేంకట సత్యనారాయణస్వామి వారి దేవస్థానం, అన్నవరం, కాకినాడ జిల్లా.

ఇ-ప్రొక్యూర్‌మెంట్ మరియు సీల్డ్ టెండరు ప్రకటన

ఉచిత వైద్యశాల: E-46508, తేది. 26-6-2025

శ్రీవీరవెంకట సత్యనారాయణస్వామి వారి ఉచిత వైద్యశాలకు అవసరమగు వివిధ రకముల మందులు సరఫరా చేయుటకు వర్క్ ఆర్డర్ ఇచ్చిన నాటి నుండి రెండు సంవత్సరము కాలపరిమితికి గాను ఈ ప్రొక్యూర్మెంట్ మరియు సీల్డు టెండర్లు పిలువబడుచున్నవి, ప్రథమ ధరావత్తు రూ.25,000/-లు టెండరు షెడ్యూల్ రూ.1,000/-లు, GST-180/- వెరసి రూ.1,180/-లు చెల్లించి ది.7-7-2025 నుండి ది.13-7-2025 వరకు పొందవచ్చును.

ప్రొక్యూర్మెంట్ https://tender.apeprocurement.gov.in నందు చూడగలరు. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనిచేయు వేళలయందు ఈ నంబర్ల నందు సెల్: 9177785774, 9441240300, 9490712066, 7207335477

VEERLA SUBBARAO
SPL.Deputy Collector & Executive Officer

మరిడమ్మ ఆలయంలో జిల్లా జడ్జి పూజలు

పెద్దాపురం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): పెద్దాపురం మరిడమ్మ అమ్మవార్ని పెద్దాపురం ఏడో అదనపు జిల్లా జడ్జి చంద్రమౌళీశ్వరి, రాజమహేంద్రవరం తొమ్మిదవ అదనపు జిల్లా సెషన్స్ కమ్ ఫ్యామిలీ కోర్టు జడ్జి ఎం.మాధురి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఏసీ కె.విజయలక్ష్మి వారికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. వేదపండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదం, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • రాజవొమ్మంగి • అడ్డతీగల • వై రామవరం • గంగవరం • దేవీపట్నం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

సీఎం దృష్టికి నియోజకవర్గ సమస్యలు



చంద్రబాబుతో ఉన్న ఎమ్మెల్యే, విజయభాస్కర్

రంపచోడవరం జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : రంపచోడవరం నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు వద్ద రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి ప్రస్తావించారు. ప్రధానంగా పింఛన్లు, రేషన్ కార్డులు లేకుండా ఉన్నవారి సమస్యలు పరిష్కరించాలని, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా సంక్షేమ పథకాలు అందజేయాలని కోరారు. అలాగే అటవీశాఖ అనుమతులు లేక ఆగిపోయిన రహదారి నిర్మాణాల కోసం, పలు పర్యాటక ప్రదేశాల వద్ద సందర్శకుల నుంచి అధిక మొత్తంలో వసూళ్లు ఆపాలని, రాజవొమ్మంగి మండలంలో కిర్రాబు ఆనకట్ట నిర్మాణం, చింతూరు డివిజన్‌లో ముంపు గ్రామాల ప్రజలకు వరదలు రాకముందే సురక్షిత ప్రాంతాలకు తరలింపు, తదితర అంశాలను తీసుకువెళ్లినట్టు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలిపారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మఠం విజయభాస్కర్ ఉన్నారు.

'పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి'

దేవీపట్నం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పోలవరం నిర్వాసిత కాలనీలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. శనివారం ఆయన మండలంలో పర్యటించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. పెన్నికలపాడు నిర్వాసిత కాలనీలో తాగడానికి కూడా మంచినీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నా.. అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. కాలనీలు కట్టారు తప్ప బాత్‌రూమ్‌లు కట్టకుండా డబ్బులు మార్చుకుని కాంట్రాక్టర్లు వదిలేశారన్నారు. నిర్వాసిత కాలనీల్లో బోర్లు వేశారు కానీ నీళ్లు రావడంలేదన్నారు. గ్రామాలు ఖాళీ చేసిన డీఫారం భూములకు డబ్బులు ఇవ్వకుండా నిర్వాసితులను మోసం చేస్తున్నారన్నారు. పోలవరం నిర్వాసిత కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే ఐటీడీఏను ముట్టడిస్తామని లోకనాథం అన్నారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శి సభ్యురాలు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ ఎం.వాణిశ్రీ, శాంతి రాజు, శ్రీను, రాము పాల్గొన్నారు.

వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్



సరుకులు అందజేస్తున్న దృశ్యం

మోతుగూడెం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): వై. రామవరం మండలం బొడ్డగండి పంచాయతీ డొంకరాయిలో వృద్ధులు, దివ్యాంగులు గురువారం నుంచి ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నట్టు తహశీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. డొంకరాయిలో ఈనెల 30 వరకు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఈ గ్రామంలో మొత్తం 68 మంది దివ్యాంగులు, వృద్ధులకు, మంగంపాడులో 29 మంది వృద్ధులకు అందించామన్నారు. జీసీసీ సేల్స్ మెన్ నైని ధర్మయ్య సరుకులు పంపిణీ చేశారు.

జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఆకస్మిక తనిఖీ



పత్రికలను లెక్కిస్తున్న గ్రంథాలయ కార్యదర్శి

వై.రామవరం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి):జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వరప్రసాద్ శనివారం మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీలు జరిపారు. ఇందులో భాగంగా దినపత్రికలు, ఇతర మాసపత్రికలు, రికార్డులు ఒక్కొక్కటిగా లెక్కించారు. అయితే తనిఖీలు కక్షపూరితంగా చేస్తున్నారని గ్రంథాలయ అధికారి జర్తా సత్యవతి ఆరోపించారు. రెండురోజుల్లో రైటర్ అవుతున్న సమయంలో భార్యతో కలిసి మూడు సంవత్సరాల క్రితం పత్రికలు తనిఖీ చేసి గిరిజన ఉద్యోగినైన తనను వేధించడం సరికాదని, గ్రంథాలయం వర్షాలకు లీకవుతుందని విద్యుత్ సరఫరా లేదని మహిళా ఉద్యోగిగా చీకటిపడే వరకు విధులు నిర్వహించడంలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పట్టించుకోవడం లేదని గతంలో ఎస్టీ కమిషన్, రాష్ట్ర పౌర గ్రంథాలయ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేసినందుకు ఇలా వేధింపులకు గురిచేస్తున్నారని గ్రంథాలయ అధికారి సత్యవతి ఆవేదన చెందారు.

కొందరి స్వార్థ ప్రయోజనాలతో వైసీపీకి నష్టం

● పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంత్రి ప్రగడ నర్సింహారావు

ఎటపాక, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): రంపచోడవరం నియోజకవర్గంలో కొందరి స్వార్థ ప్రయోజనాలకు వైసీపీని పణంగా పెట్టారని ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంత్రి ప్రగడ నర్సింహారావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పురుషోత్తపట్నంలో వైసీపీ మండల కార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా నర్సింహారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అనంతబాబు నాయకత్వం చేపట్టక ముందు నుంచి వైసీపీ జెండాను భుజాన ఎత్తుకుని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసినట్టు ఆయన పేర్కొన్నారు. అప్పటి నుంచి నేటి వరకు పార్టీ అధికారంలో లేకపోయినా ఉన్నామని చెప్పారు. కానీ నియోజకవర్గం ముఖ్య నేతలు పార్టీని కానీ, కార్యకర్తలను గానీ పట్టించుకున్న దాఖలాలు లేవని వ్యాఖ్యానించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎటువంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. ప్రస్తుతం కొందరి నేతల తీరుతో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబుకు వ్యతిరేకంగా మాట్లాడొద్దని కొందరు తమను బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడారు. తీవ్ర అసంతృప్తితో ఉన్న నాయకులను బుజ్జగించే ప్రయత్నం చేశారు. నియోజకవర్గంలో మెజార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం ప్రకారమే పదవులు, ప్రజాప్రతినిధులకు అవకాశం ఇచ్చామని, వైసీపీలో పోటీకి అవకాశం ఇవ్వలేదని చెప్పుకొచ్చారు.

సొసైటీ కమిటీ చైర్మన్‌గా వెంకటేశ్వరరావు

కూనవరం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మండల సొసైటీ చైర్మన్‌గా మండలానికి చెందిన తోటకూరి వెంకటేశ్వరరావు శనివారం ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికపై పోలవరం టీడీపీ మండల కమిటీ ఆనందం వ్యక్తం చేసింది. నూతన చైర్మన్ మాట్లాడుతూ తనను ఎన్నుకున్న కూటమి నాయకులకు, ఎమ్మెల్యే శిరీషదేవికి, టీడీపీ నేత మఠం భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పేకాటాడుతున్న 12 మంది అరెస్టు

రాజవొమ్మంగి జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : వట్టిగెడ్డ గ్రామ శివారులో శుక్రవారం రాత్రి పేకాట ఆడుతున్న 12 మందిని అరెస్టు చేసినట్టు రాజవొమ్మంగి ఎస్ఐ నరసింహమూర్తి తెలిపారు. అరెస్టు చేసిన వారి నుంచి రూ.9440 నగదు, 104 పేక ముక్కలు సీజ్ చేసి, వారిపై కేసు నమోదు చేశామన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే ఇవ్వాలి



ప్రత్తిపాడులో మాట్లాడుతున్న లిబరేషన్ పార్టీ, గిరిజన సంఘం నాయకులు

ప్రత్తిపాడు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే మంజూరు చేయాలని ఆదివాసీ సంఘం జిల్లా కన్వీనర్ జార్జ్ ముసలయ్య, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు రేచుకట్ల సింహాచలం డిమాండ్ చేశారు. స్థానిక లిబరేషన్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏపీ ఆదివాసీ సంఘం కాకినాడ జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ముసలయ్య, సింహాచలం మాట్లాడుతూ సబ్‌ప్లాన్ ఏజెన్సీ ప్రాంతంలో కుల ధ్రువీకరణపత్రాలు జారీలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. ఆర్డీవోలు, తహశీల్దార్లు తరుచూ మారుతుండటంతో ఆదివాసీ బాలబాలికలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో ఆలస్యమవుతుందన్నారు. దీని వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. దీనిపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పీఎస్ అజయ్‌కుమార్, ఆదివాసీ రాష్ట్ర కన్వీనర్ జక్కంపూడి రాజు, అఖితభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘ అధ్యక్షుడు వేగుపాటి అర్జునరావు, బోసూరి బాలరాజు, మానుకొండ లచ్చబాబు, కురుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలించిన ఎంపీడీవో



పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

గండేపల్లి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఎన్టీరాజాపురంలో జరుగుతున్న పారిశుధ్య పనులను శనివారం ఎంపీడీవో కె.చంద్రరావు పరిశీలించారు. డ్రైన్లుక్లీనింగ్, రోడ్ల పక్కన చెత్త తొలగింపు పనులు పరిశీలించారు. డోర్ టు డోర్ తడిచెత్త, పొడి చెత్త సేకరణ, ట్యాక్ ఇన్ లైన్ క్లోరినేషన్ నిర్వహణపై తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి పాటుపడాలి



శంఖవరంలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న సురేష్

శంఖవరం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ప్రతీ విద్యార్థి ఉన్నత చదువులు అభ్యసించి దేశాభివృద్ధికి పాటుపడాలని టీడీపీ సీనియర్ నేత పర్వత సురేష్ అన్నారు. శనివారం స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ పుస్తకాల కిట్లను అందించారు. ఉపసర్పంచ్ చింతంనీడి కుమార్, బుర్రా వాసు, మేకల కృష్ణ, బుర్రా లచ్చబాబు పాల్గొన్నారు.

సాదాసీదాగా ఏలేశ్వరం కౌన్సిల్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ అలమండ సత్యవతి

ఏలేశ్వరం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఏలేశ్వరం కౌన్సిల్ సమావేశం తూతూ మంత్రంగా సాగింది. శనివారం నగర పంచాయతీ సమావేశం చైర్‌పర్సన్ అలమండ సత్యవతి అధ్యక్షతన నిర్వహించారు. హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు అజెండాలో అంశాలను చదివి వినిపించారు. నగర పంచాయతీ పరిధిలో 20వార్డులు ఉండగా కనీస వసతులు లేవు, చిన్నపాటి వర్షానికి వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండటంతో రోడ్లు చెరువును తలపిస్తున్నాయి. దీంతో ప్రజలు నానాఅవస్థలు పడుతున్నా నగరపంచాయతీ అధికారులు, కౌన్సిలర్లు సమావేశంలో చర్చించపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైస్ చైర్‌పర్సన్ మసిరపు బుజ్జి, శిడగం త్రివేణి, కౌన్సిలర్లు మూది నారాయణ స్వామి, బొదిరెడ్డి గోపి, బదిరెడ్డి గోవిందు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం



ప్రత్తిపాడు మెయిన్ పాఠశాలలో విద్యా కిట్లు అందజేస్తున్న టీడీపీ నాయకులు

ప్రత్తిపాడు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మదినే దొరబాబు, ప్రత్తిపాడు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు వెలుగుల కొండలరావు (నాని) చెప్పారు. స్థానిక మండల పరిషత్ మెయిన్ పాఠశాల, డీఎస్‌టీ పాఠశాలలో శనివారం 250మంది విద్యార్థులకు విద్యామిత్ర కిట్లు అందజేశారు. ప్రభుత్వం అందిస్తోన్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. విద్యా కమిటీ చైర్మన్ పల్లెబోయిన ప్రభావతి, హెచ్‌ఎంలు ధనలక్ష్మి, రామలక్ష్మి, టీడీపీ నాయకులు పోలిశెట్టి శ్రీనివాస్, ముత్యాల రాంబాబు, మదినే స్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వసతులతో కూడిన విద్య

ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



తూర్పు లక్ష్మీపురంలో విద్యార్థులకు విద్యామిత్రకిట్లు అందజేస్తున్న నాయకులు

ఏలేశ్వరం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో వసతులతో కూడిన విద్యను అందిస్తున్నట్టు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పేర్కొన్నారు. మండలంలోని తూర్పులక్ష్మీపురం, జె.అన్నవరం, మర్రివీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లను ఆయన పంపిణీ చేశారు. గతంలో 8వ తరగతి వరకు ఉన్న పాఠశాలను విద్యాశాఖ అనుమతులతో 9,10 అప్‌గ్రేడ్ తరగతులను ఎంపీపీ ప్రారంభించారు. మర్రివీడు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఎంపీటీసీ యిజనగిరి ప్రసాద్, వైస్ సర్పంచ్ బాస్, స్కూల్ చైర్మన్ బండి దుర్గాభవాని, నాయకులు పాల్గొన్నారు.



పోలీసులకు పట్టుబడిన వ్యక్తితో సీఐ గీతారామకృష్ణ

యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే

కఠిన చర్యలు

తుని సీఐ గీతారామకృష్ణ

తుని రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): స్కూల్, కాలేజీలకు వెళ్లే యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని తుని సీఐ గీతారామకృష్ణ హెచ్చరించారు. తునిలోని బ్యాంక్ కాలనీ శివారులో ఉన్న గవర్నమెంట్ బాలికల కళాశాల వద్ద ఒకవ్యక్తి కాలేజీలకు వెళ్లే ఆడపిల్లలను ఇబ్బందులు పెడుతున్నట్లు కళాశాల ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు బీట్ నిర్వహించి వీరవరపు పేటకు చెందిన కాళ్ళ సాయి అనే వ్యక్తిని అరెస్ట్ చేశామన్నారు. అతడిపై కేసు నమోదు చేసి తుని ఎస్ఐ విజయ్‌బాబు దర్యాప్తు చేస్తున్నారు. పట్టణ పరిధిలోని స్కూల్స్, కాలేజీల వద్ద సంబంధంలేని వ్యక్తులు సంచరించినా, ఆడపిల్లలను వేధించినా టోల్‌ఫ్రీ నెంబరు 112 లేదా 9440796572కు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్

వర్గీకరణ మోదీ కుట్ర

జగ్గంపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ ప్రధాని మోదీ, బీజేపీ కుట్ర అని మాల మహానాడు, రాక్స్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. శనివారం జగ్గంపేటలో ఆర్ఎస్ రత్నాకర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ దళితులు రాజ్యాధికారం వైపు కన్నెత్తి చూడకుండా రాజకీయం చేయడమే వారి లక్ష్యమన్నారు. అన్ని వర్గాలు రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి ఎస్సీ వర్గీకరణ ముసుగులో తొక్కేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కొప్పుల ప్రేమ్ బాబు, నెల్లి సూరిబాబు, కనికెళ్ళ నాని, కూసి కొండబాబు పాల్గొన్నారు.

1200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రత్తిపాడు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు పరిధిలో గల కిర్లంపూడి మండలం సోమరాయునిపేట గ్రామంలో సారా స్థావరాలపై దాడులు చేసి 1200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. తామరాడకు చెందిన పెండ్యాల సతీష్‌పై పరారీ కేసు నమోదు చేశామని ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.శివప్రసాద్ తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పున్నం వంశీ రామ్, సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతుల నవీన్ పరామర్శ



ఇర్రిపాకలో తమ్మిరాజు కుటుంబాన్ని పరామర్శిస్తున్న జ్యోతుల నవీన్‌కుమార్

జగ్గంపేట రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఇర్రిపాకకు చెందిన టీడీపీ నాయకుడు పంతం తమ్మిరాజుబాబు మేనకోడలు అమ్ము ఇటీవల మరణించడంతో శనివారం తమ్మిరాజు కుటుంబాన్ని టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట పంతం సత్యనారాయణ, బస్వా చినబాబు, జ్యోతుల బాబ్జి తదితరులు ఉన్నారు.

దొరబాబుకు సేవారత్న పురస్కారం



సేవారత్న పురస్కారం అందుకుంటున్న దొరబాబు

ప్రత్తిపాడు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ధర్మవరానికి చెందిన రాయుడు దొరబాబుకు సేవారత్న పురస్కారం లభించింది. తమిళనాడులోని హోసూరులో శనివారం సాయంత్రం దొరబాబుకు అవార్డును కర్నాటక మాజీ మంత్రి, కర్నాటకకు చెందిన అసిస్టెంట్ పోలీసు కమిషనర్ డాక్టర్ ఎస్‌బీ చబ్బిలు అందజేశారు. సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన సేవలకు సేవారత్న పురస్కారం లభించింది. ఈ సందర్భంగా పలువురు ఆయన్ను అభినందించారు.

బడిఈడు బాలలను బడిలో చేర్పించాలి



శరభవరంలో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రత్తిపాడు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): బడిఈడు బాలలను బడిలో చేర్పించాలని కోరుతూ శరభవరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అయిదేళ్లు నిండిన చిన్నారులను తప్పనిసరిగా బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులు, బాలలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటలు సాగు చేయాలి: డ్వామా పీడీ

గొల్లప్రోలురూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఉద్యానవన పంటల సాగుకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా అందిస్తున్న సహ కారాన్ని వినియోగించుకుని పంటలు వేయాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ అడపా వెంకటలక్ష్మి సూచించారు. గొల్లప్రోలు మండలం చెం దుర్తి గ్రామంలో ఇళ్ల వద్ద ఉపాధి పథకం ద్వా రా నిర్మించుకున్న కంపోస్టు పిట్లు, పొలాల్లో తవ్విన ఫారం పాండ్‌లను ఆమె శనివారం పరిశీలించారు.మామిడిమొక్కలు చుట్టూ ట్రెం చ్ కటింగ్ పనులను ఉపాధి పథకంలో ప్రతిపాదించాలని ఆదేశించారు. ఉద్యానవన పంట ల సాగు ద్వారా అధిక ఆదాయం వస్తుందని తెలిపారు. ఆమె వెంట ఏపీవో గంగాభవానీ, జేఈ రాంజీ, సాంకేతిక సహాయకుడు ప్రవీణ్, క్షేత్రసహాయకుడు రాఘవ ఉన్నారు.

తుని పోలీస్ స్టేషన్‌కు ద్విచక్ర వాహనం



స్టేషన్‌కు మంజూరైన బైక్‌ను ప్రారంభిస్తున్న సీఐ

తుని రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్పీ చొరవతో తుని పట్టణ పోలీస్‌స్టేషన్‌కు అత్యాధునిక హంగులతో కూడిన ద్విచక్రవాహనాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ వాహనాన్ని తుని పట్టణ సీఐ గీతారామకృష్ణ ప్రారంభించారు. తునిలో మరింతగా గస్తీ పెంచడానికి, నేరాలు నిరోధించడానికి ఈ వాహనం సహాయపడుతుందని సీఐ తెలిపారు.

'ఆదిత్య'లో ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

గండేపల్లి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ గ్రౌండ్ ఇంప్రూవ్‌మెంట్ టెక్నిక్‌లో ఇటీవల పురోగతులు అనే అంశంపై వారం రోజులు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విజయవంతంగా ముగిసిందని డిప్యూటీ ప్రోచాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. జేఎన్‌టీయూకే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ డైరెక్టరేట్, జేఎన్‌టీయూకే కాకినాడ సివిల్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్తంగా నిర్వహించగా ఆదిత్య యూనివర్సిటీ ఆతిథ్యం ఇచ్చిందన్నారు. వారం రోజులు భూసంధాన పద్ధతులు, భౌగోళిక ఇంజనీరింగ్‌లో అభివృద్ధిపై నిపుణులు చర్చలు నిర్వహించారు.

అధ్యాపకులకు ఇండక్షన్ ప్రోగ్రాం

ఆదిత్య యూనివర్సిటీలో ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో 5రోజుల అధ్యాపకుల ఇండక్షన్ ప్రోగ్రాం విజయవంతంగా ముగిసిందని డిప్యూటీ ప్రోచాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు.

అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ఒమ్మంగిలో మురికినీటి డ్రైనును పరిశుభ్రం చేసే పనులు పరిశీలిస్తున్న అధికారులు

ప్రత్తిపాడు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా పంచాయతీలు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్‌బాబు కోరారు. ఒమ్మంగిలో శనివారం ఎంపీడీవో పర్యటించారు. గ్రామంలోని మురికినీటి డ్రైన్లలో పూడిక తీత పనులను ఆయన పరిశీలించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. చింతలూరు గ్రామంలో డిప్యూటీ ఎంపీడీవో కాశీ విశ్వనాథ్ పర్యటించారు. కార్యక్రమంలో కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందిస్తా

కిర్లంపూడి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గెద్దనాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ ప్రశాంతి అన్నారు. శనివారం బాధ్యతలు స్వీకరించిన ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందిస్తామన్నారు. డెంటల్ వైద్యాధికారిణి శైలజ మాట్లాడుతూ ప్రతీ శనివారం రోగులకు సేవలు అందిస్తున్నామన్నారు. డాక్టర్ అభిషేక్, సర్పంచ్ మొల్లేటి గంగాభవాని, గంగాధర్ పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లపై అవగాహన సదస్సు

కోటనందూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ బూత్‌లపై అవగాహన కల్పిస్తున్నామని తహశీల్దార్ పివివి సత్యనారాయణ అన్నారు. శనివారం కోటనందూరు కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ, వైసీపీ ప్రజాప్రతినిధులతో సమావేశం జరిపారు. తహశీల్దార్ మాట్లా డుతూ మండలంలో మొత్తం 4 బూత్‌లు పెరుగుతున్నాయని తెలిపారు. స్థానిక సంస్థ ల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ గీత, టీడీపీ మండలాధ్యక్షుడు పోతల సూరిబాబు, షేక్‌నవాబ్‌జానీ, సామిసీడు కృష్ణార్జున, లగుడు సత్యనారాయణమూర్తి, చిటికెల సత్యనారాయణ, ఎస్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

Anand CINEMAS (4 SCREENS) Experience it in 4K Dolby Atmos
DEVI CINEMAS (4 SCREENS) Experience it in 4K Dolby Atmos
KAKINADA
BOOK YOUR TICKETS on district (Paytm) APP



Anand Cinemas	Devi Cinemas
KANNAPPA (TEL) (U/A) 11-00AM, 2-45PM, 6-30PM, 10-15PM	KANNAPPA (TEL) (U/A) 11-00AM, 2-45PM, 6-30PM, 10-15PM
F1 THE MOVIE (U/A) (TEL) 11-30AM, 2-15PM, 6-30PM, 9-30PM	MAARGAN (TEL) 11-30AM, 2-45PM 6-30PM, 9-30PM
MAARGAN (U/A) (TEL) 11-40AM, 2-40PM, 6-40PM, 9-40PM	MAA (HINDI) 11-45AM, 2-20PM, 6-45PM, 9-00PM
KUBERAA (TEL) 11-20AM, 3-00PM, 6-45PM, 10-15PM	

శ్రీ వీర వేంకట సత్యనారాయణస్వామి వారి దేవస్థానం, అన్నవరం, కాకినాడ జిల్లా.

ఇ-ప్రొక్యూర్‌మెంట్ మరియు సీల్డ్ టెండరు ప్రకటన

ఉచిత వైద్యశాల: E-46508, తేది. 26-6-2025

శ్రీవీరవెంకట సత్యనారాయణస్వామి వారి ఉచిత వైద్యశాలకు అవసరమగు వివిధ రకముల మందులు సరఫరా చేయుటకు వర్క్ ఆర్డర్ ఇచ్చిన నాటి నుండి రెండు సంవత్సరము కాలపరిమితికి గాను ఈ ప్రొక్యూర్మెంట్ మరియు సీల్డు టెండర్లు పిలువబడుచున్నవి, ప్రథమ ధరావత్తు రూ.25,000/-లు టెండరు షెడ్యూల్ రూ. 1,000/-లు, GST-180/- వెరసి రూ.1,180/-లు చెల్లించి ది.7-7-2025 నుండి ది.13-7-2025 వరకు పొందవచ్చును.

ప్రొక్యూర్మెంట్ https://tender.apeprocurement.gov.in నందు చూడగలరు. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనిచేయు వేళలయందు ఈ నంబర్ల నందు సెల్: 9177785774, 9441240300, 9490712066, 7207335477

VEERLA SUBBARAO
SPL.Deputy Collector & Executive Officer